రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

ఉరివేసుకుని యువకుడు ఆత్మహత్య

షాబాద్, జూలై 13, ప్రభాతవార్త : ఉరివేసుకుని యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది. షాబాద్ పోలీస్ ఇన్స్పెక్టర్ కాంతారెడ్డి తెలిపిన వివరాల మేరకు.... మండల పరిధిలోని బొబ్బిలిగామ గ్రామానికి చెందిన సిద్ధపురం రమేష్ (24) శంషాబాద్‌లో కారు డ్రైవర్ పనిచేస్తూ, అప్పుడప్పుడు ఇంటికి వచ్చి వెళ్లేవాడు. ఎప్పటిలాగే గత మూడు రోజుల క్రితం స్వగ్రామానికి వచ్చిన రమేష్ పొలం వద్ద పనిచేస్తున్న తండ్రి నర్సింలు తాగేందుకు నీళ్ల ఇచ్చి, ఇంటికి వెళ్తున్నానని చెప్పి వచ్చాడు. సాయంత్రం పొలం పనులు ముగించుకుని ఇంటికి వచ్చిన తల్లి లక్ష్మమ్మకు ఇంటి తలుపులు లోపల నుండి గడియ పెట్టి ఉండడంతో కిటికిలోంచి లోపలికి చూచింది. లోపలి గదిలో ఇంటి పైకప్పు సీలింగ్‌కు నైలాన్ తాడుతో ఉరివేసుకుని రమేష్ వేలాడుతూ కనిపించాడు. వెంటనే చుట్టుపక్కల వారిని పిలుచుకుని ఇంటి తలుపులు పగలగొట్టి రమేష్ ను రక్షించేందుకు ప్రయత్నించగా, అప్పటికే అతను మృతి చెందాడు. మృతుని తండ్రి నర్సింలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ధైర్యంగా ఉండాలి : జయమ్మ శ్రీనివాస్

శంషాబాద్, జూలై 13, ప్రభాతవార్త: రాజేంద్రనగర్ నియోజకవర్గంలో రోజు రోజుకు టిఆర్ఎస్ పార్టీలో జరుగుతున్న రాజకీయ పరిణామాల దృష్ట్యా నాయకులు కార్యకర్తలు పార్టీ అభిమానులు అధైర్యపడకుండా గులాబీ జెండా పట్టుకుని ముందుకు సాగాలని శంషాబాద్ తాజా మాజీ ఎంపిపి దిద్యాల జయమ్మ శ్రీనివాస్ సూచించారు. శుక్రవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ తన అనుచరులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్న సందర్భంగా జరుగుతున్న రాజకీయ పరిణామాలపై శనివారం స్పందించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో జరుగుతున్న రాజకీయ సమీకరణల దృష్ట్యా పార్టీని నమ్ముకుని ఉన్న నాయకులు కార్యకర్తలు అధైర్య పడవద్దని పార్టీ గత వైభవాన్ని కాపాడుకోవడానికి అందరూ సిద్ధంగా ఉండాలని సూచించారు. నియోజకవర్గంలోని నాయకులు కార్యకర్తల వెంబడి తాను ఉంటానని పార్టీ అధిష్టానం కూడా మనకు అండగా ఉంటుందని జయమ్మ శ్రీనివాస్ పేర్కొన్నారు. మనం నిరంతరం పోరాడుదాం కలిసికట్టుగా ఉందాం ప్రజలకు తోడుగా ఉంటుంది. ప్రజా సమస్యలపై పోరాటం చేద్దాం. ప్రజలతో మమేకమై పార్టీని ముందుకు తీసుకుని పోదాం అంటూ పార్టీ నాయకులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

గృహజ్యోతి అందని లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలి : కలెక్టర్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త : గతంలో ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకొని అర్హత ఉండి గృహజ్యోతి పథకం అందని లబ్ధిదారులు ప్రజాపాలన సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసు కోవాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. లబ్ధిదారులు ఇల్లు మారినప్పుడు ,విద్యుతునత మీటర్ యూనిక్ సర్వీస్ నంబర్ అనుసంధానంలో లోపాల వల్ల ప్రయోజనాలు పొందలేని వారు వివరాలు సవరించుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందని ఆయన తెలిపారు.ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు ఏవైనా తప్పులు దొర్లినట్లు అయితే మండల కేంద్రాల్లోని ఎంపిడివో కార్యాలయంలో ,మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపల్ కార్యాలయాల్లో ప్రత్యేకంగా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.అర్హులందరికి సంక్షేమ పథకాలు అందాలనే లక్ష్యంతో వివిధ పథకాలకు ప్రజాపాలనలో అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని,కొందరు అర్జీదారులు దరఖాస్తుల్లో తప్పులు పూరించిన యెడల లబ్ధి పొందకుండా ఉన్నారని ఆయన తెలిపారు.అర్హులైన లబ్ధిదారులకు ప్రజాపాలన పథకాల ద్వాఆర లబ్ధి పొందేందుకు వీలుగా తప్పులను సరి చేసేందుకు ప్రజాపాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.గృహ జ్యోతి కింద విద్యుత్ బిల్లు,గ్యాస్ సిలిండర్‌కు ప్రభుత్వం నిర్ధేశించిన విధంగా అందనట్లు అయితే రేషన్ కార్డు,విద్యుత్ బిల్లు,కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు ,ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న రసీదుతో పాటు ప్రజాపాలన సేవా కేంద్రాల వద్దకు వెళ్లి తమ దరఖాస్తులో ఉన్న తప్పులను సరి చేసుకొని అర్హులైన అర్జీదారులు ప్రజాపాలన పథకాల ఫలితాలను పొందవచ్చునని కలెక్టర్ తెలిపారు.

సిఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన జహంగీర్‌ఖాన్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న శంషాబాద్ మున్సిపల్ కౌన్సిలర్ మైనార్టీ నాయకుడు మహమ్మద్ జహంగీర్‌ఖాన్

శంషాబాద్,జూలై 13, ప్రభాతవార్త: శంషాబాద్ మున్సిపల్ కౌన్సిలర్ మైనార్టీ నాయకుడు మహమ్మద్ జహంగీర్‌ఖాన్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం రేవంత్‌రెడ్డి నివాసంలో ఆయన కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. శంషాబాద్ పురపాలక సంఘం పరిధిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి తనవంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ తీసుకున్న నిర్ణయాన్ని ఏకగ్రీవంగా బలపరుస్తూ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని జహంగీర్ ఖాన్ తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరే విధంగా చొరవ తీసుకుని పార్టీని బలోపేతం చేస్తానని అన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ రాష్ట్రనాయకుడు గణేష్‌గుప్తా మున్సిపల్ చైర్ పర్సన్ కొలను సుష్మామహేందర్‌రెడ్డి మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు దూడల వెంటటేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

ఘట్‌కేసర్, జూలై 13, ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని అఖిలభారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఘట్‌కేసర్ పట్టణంలో శనివారం మేడ్చల్ జిల్లా ఏఐఎస్ఎఫ్ సమితి నాయకుల సమావేశం జరిగింది. రాష్ట్ర కార్యదర్శి లక్ష్మణ్ మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న 8 వేల కోట్లపైచిలుకు స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలన్నారు. ప్రభుత్వాలు మారుతున్నా విద్యార్థుల ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయకపోవడంతో ఫీజులు చెల్లించలేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. కళాశాల యాజమాన్యాలు ఫీజుల కోసం విద్యార్థులపై ఒత్తిడి తెస్తుండటంతో వారి తల్లిదండ్రులు అప్పులు చేసి కడుతున్నారని తెలిపారు. యాజమాన్యాలు కూడా అప్పులు తీసుకువచ్చి అధ్యాపకులకు జీతాలు ఇస్తున్నామని అంటున్నారని సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే బకాయిలు విడుదల చేసేలా న్యాయం చేయాలని లేకుంటే విద్యార్థులతో కలిసి పెద్దఎత్తున ఉద్యమిస్తామని లక్ష్మణ్ స్పష్టం చేశారు. ఈసమావేశంలో ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎండి. అన్వర్, ఉపాధ్యక్షులు హరీష్, ఘట్‌కేసర్ మండల అధ్యక్షులు అజయ్, కార్యదర్శి వీరబోయిన మహేశ్, అనిల్, శ్రీకాంత్, ఉపాధ్యక్షులు ప్రశాంత్, సహాయ కార్యదరి ్శ సిద్దార్థ్, కోశాధికారి శ్రీరామ్, శ్రీకాంత్, ఆకాష్, వెంకట్, రాము తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మణ్ తదితరులు

కన్న కొడుకే కడతేర్చాడు

కృష్ణ హత్య కేసులో ప్రధాన సూత్రదారి శివ
వివరాలు వెల్లడించిన శంషాబాద్ డిసిపి రాజేష్
ఆస్తి తగదాలే కారణం...
హత్యలో కీలక పాత్ర బాడిగార్డ్‌దే..
హత్యకు రూ.25 లక్షల సుపారి, ఇల్లు ఆఫర్

షాద్‌నగర్, జూలై 13, (ప్రభాతవార్త) : ప్రముఖ రియల్టర్ కమ్మరి కృష్ణ హత్య కేసులో మీస్టరీ వీడింది. ఆస్తి కోసమే కన్న కొడుకే తండ్రిని కడతేర్చాడన్న విషయం పోలీసుల దర్యాప్తులో తెలిపోయింది. దీంతో శనివారం షాద్‌నగర్ పట్టణ ఏసీపీ కార్యాలయంలో శంషాబాద్ డీసీపీ రాజేస్ మీడియా సమావేశం ఏర్పాటు కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. డీసీపీ రాజేష్ తెలిపిన వివరాల... ఈనెల 10వ తేదిన ఫరూఖ్‌నగర్ మండలం కమ్మదనం గ్రామ శివారులో కేకే ఫామ్ హౌస్‌లో సన్‌సిటీ బండ్లగూడ జాగీర్ ప్రాంతానికి చెందిన కమ్మరి కృష్ణ దారుణ హత్యకు గురయ్యారు. ఈ సంఘటనకు సంబంధించి ఆయన మూడో భార్య పావని ఫిర్యాదు మేరకు ఏసీపీ రంగస్వామి పర్యావేక్షణలో సీఐ విజయ్‌కుమార్ దర్యాప్తు చేపట్టడం జరిగిందని, నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి కేసును చేదించడం జరిగిందని ఆయన తెలిపారు. దర్యాప్తులో కమ్మరి కృష్ణ మూడో భార్య పావనికి రూ.16 కోట్ల విలువైన భవనాలను, గార్డెన్ తదితర ఆస్తులను రిజిస్ట్రేషన్ చేయడంతో విషయం తెలుసుకున్న మొదటి భార్య విజయలక్ష్మి కుమారుడు కమ్మరి శివ ఆస్తి విషయంలో తండ్రితో గొడవ పెట్టుకున్నాడని, అదే క్రమంలో మరిన్ని ఆస్తులను ఆమె పేర చేస్తారన్న అనుమానంతో ఎలాగైనా ఈ సమస్యకు పరిష్కారం చూడాలన్న నిర్ణయం తీసున్నాడని వారు తెలిపారు. ఈ క్రమంలోనే తండ్రిని హత్య చేయడానికి పథకం రచించి అందుకుగాను తండ్రికి బాడిగార్డుగా ఉన్న శివానంద్ అలియాస్ బాబాను ఎంచుకున్నాడు. అందుకుగాను రూ.25 లక్షల సుపారి, ఒక ఇల్లు ఇచ్చేవిధంగా ఒప్పందం చేసుకొని అడ్వాన్స్‌గా రెండున్నర లక్షలు సుపారిగా ఇచ్చాడు. అనంతరం బాడీగార్డు బాబా మరో ఇద్దరు జీలకర్ర గణేష్ అలియాస్ లడ్డు అలియాస్ అజయ్, జేసీఎల్‌అనే ఇద్దరు వ్యక్తుల సహాకారంతో హత్య చేసినట్లు ఆయన వివరించారు. ఈ హత్య చేయడానికి నిందితులు రెండు కార్లు, ఒక ద్విచక్ర వాహనం, మూడు కత్తులను వాడారని వాటిని స్వాధీనం చేసుకున్నామని, అదేవిధంగా నిందితుడు శివానంద వద్ద రూ.50వేల నగదును స్వాదీనం చేసుకునట్లు ఆయన మీడియాకు వివరించారు. అదేవిధంగా ఈ కేసులో మరింత లోతుగా దర్యాప్తు చేయాల్సిన అవసరం ఉందని, కచ్చితంగా మరిన్ని విషయాలను చేదించేందుకు మరోసారి విచారించాల్సి ఉంటుందని డీసీపీ తెలిపారు. ఈకేసును చేదించడానికి ఏసీపీ రంగస్వామి నేతృత్వంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పోలీసు బృందానికి డీసీపీ రాజేష్ రివార్డులను అందజేశారు. ఈ విలేకరుల సమావేశంలో షాద్‌నగర్ సీఐ విజయ్‌కుమార్, ఆమనగల్లు సీఐ ప్రమోద్‌కుమార్, డిటెక్టివ్ సీఐ రామ్‌రెడ్డి, ఎస్సైలు శరత్, వరప్రసాద్, శ్రీకాంత్ తదితర పోలీస్ సిబ్బంది ఉన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న శంషాబాద్ డీసీపీ రాజేష్

కేసును ఛేదించిన సిబ్బందికి రివార్డు అందజేస్తున్న డీసీపీ, ఏసీపీలు

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం

వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు, స్పెషల్ ఆఫీసర్లు వైద్యులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించాలి

శామీర్‌పేటలోని సామాజిక ఆరోగ్య కేంద్రం-పిహెచ్‌సి హాస్పిటల్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 13, ప్రభాతవార్త

వర్షాలు కురుస్తున్నందున ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండ సంబంధిత శాఖల అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని, ప్రజలను అప్రమత్తం చేయాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో 61 గ్రామపంచాయతీలు, 5 మండల పరిషత్‌లు, 9మున్సిపాల్టీలు, 4మున్సిపల్ కార్పోరేషన్లు, 15 రెవెన్యూ మండలాలు ఉన్నాయి. జిల్లాలో ఒక జిల్లా పరిషత్ కార్యాలయం ఉన్న సంగతి తెలిసిందే. అయితే గ్రామపంచాయతీలకు, మండల పరిషత్‌లకు, జిల్లా పరిషత్‌కు ప్రజాప్రతినిధులు లేకపోవటంతో అధికారుల పాలన కొనసాగుతుంది. అయితే గ్రామాలకు స్పెషల్ ఆఫీసర్లు, మండల పరిషత్‌లకు స్పెషల్ ఆఫీసర్లు, జిల్లా పరిషత్‌కు స్పెషల్ ఆఫీసర్‌లు కొనసాగుతున్నారు. ప్రభుత్వం స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించకపోవటంతో అధికారుల పాలన కొనసాగుతుంది. సంబంధిత అధికారులు మాత్రం ప్రజలకు జవాబుదారిగ ఉండాలని, గ్రామాల్లో సమస్యలు ఉంటే కొందరు అధికారులు, సిబ్బంది స్పందించటం లేదన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది ముందుగా స్పందించాల్సిన అవసరం ఉందని, అవసరమైతే మండల ఎంపిఓలు, ఎంపిడిఓలు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని సమస్యలు పరిష్కరించే విధంగ అధికారులు ఉండాలని కోరుతున్నారు. గ్రామపంచాయతీల స్పెషల్ ఆఫీసర్లు కనీసం వారానికి రెండు రోజులు అయినా ప్రజలకు అందుబాటులో ఉండాలని, మండల స్పెషల్ ఆఫీసర్లు కూడ వారానికి రెండు సార్లు కార్యాలయాల్లో అందుబాటులో ఉంటే ప్రజల సమస్యలు పరిష్కరించటానికి వీలు ఉంటుందని ప్రజలు భావిస్తున్నారు. అయితే ఇక మున్సిపాల్టీలకు, మున్సిపల్ కార్పోరేషన్లకు మాత్రమే ప్రజాప్రతినిదులు పదవుల్లో కొనసాగుతున్నారు. అయితే వర్షాకాలం ప్రారంభమైనందున ప్రజలు ముసుర్లతో ఆరోగ్య సమస్యలు ఎదరర్కొనకుండ సంబంధిత శాఖల అధికారులు గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఎంపిఒలు, ఎంపిడిఒలు, జడ్పీసిఇఒ, కలెక్టర్, ఇక మున్సిపాల్టీ,కార్పోరేషన్‌లలోనూ అధికారులతో పాటు చైర్మన్లు, కౌన్సిలర్లు, కార్పోరేటర్లు, మేయర్లు, అదే విధంగ వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, ప్రాధమిక ఆరోగ్యకేంద్రాల వైద్యులు, సిబ్బంది కూడ అందరు కలిసి ఆయా ప్రాంతాల్లో పరిశుభ్రతకు, దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. గ్రామాల్లో, మున్సిపాల్టీల్లోనూ దోమల నివారణకు పాగింగ్ యంత్రాలను ఉపయోగించాలని ప్రజలు కోరుతున్నారు. మురికి నిల్వలు లేకుండ, వర్షపు నీటి నిల్వలు లేకుండ తగు చర్యలు తీసుకోవాలని ప్రజలకు సంబంధిత అధికారులను కోరుతున్నారు. వర్షాలు ప్రారంభమైనందున ఇక దోమలు స్వైర విహారం చేస్తున్నాయని, వాటిని అరికట్టటానికి పాగింగ్ యంత్రాలను ఉపయోగించి నివారణ చర్యలు తీసుకోవాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు. అయితే మలేరియా, డెంగ్యూ, జ్వరాలు, పలు ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని పలువురు పేర్కొంటున్నారు. మేడ్చల్ మండలంలో ఒకరు డెంగ్యూతో మృతిచెందారన్న విషయం పత్రికల్లో, మాద్యమాల్లోనూ రావటంతో ప్రజలు భయంబ్రాంతులకు గురవుతున్నారని, ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండ సంబంధిత అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

ఎమ్మెల్యే జోలికొస్తే ఖబడ్దార్ .!

కాంగ్రెస్‌ను విమర్శించే అర్హత రోహిత్‌రెడ్డికి లేదు
మాజీ ఎమ్మెల్యే వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్ నేతలు

తాండూరు, జూలై 13, ప్రభాతవార్త : సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

స్థానిక ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డి జోలికి వస్తే ఖబడ్దార్ అంటూ మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డిపై కాంగ్రెస్ నేతలు ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ పార్టీని విమర్శించే అర్హత మీకు లేదని అన్నారు. శనివారం తాండూరులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న, డిసిసిబి జిల్లా డైరెక్టర్ రవిగౌడ్, సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్‌కుమార్, ఉత్తంచంద్, బాతుల వెంకట్, భీమయ్య, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్‌రెడ్డి, అజయ్ ప్రసాద్, వివిద మండలాల మార్కెట్ కమిటీ చైర్మన్‌లు, నాయకులు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీపై రోహిత్‌రెడ్డి చేసిన విమర్శలను ఖండించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి చేసిన అరాచకాలు తెలుసని, ప్రజలే ఆయనకు గుణపాఠం చెప్పారని అన్నారు. రోహిత్‌రెడ్డి, ఆయన అనుచరులే ఇసుక మాఫియాకు, దౌర్జన్యాలకు పాల్పడ్డారని విమర్శించారు. రోహిత్‌రెడ్డి తండ్రి విఠల్‌రెడ్డి, తల్లి ప్రమేదిని జెడ్పిటీసీ, బాబాయిలు శ్రీశైల్‌రెడ్డి, నర్సిరెడ్డి తదితరులు కుటుంబ రాజకీయాలు చేశారని ఆరోపించారు. కుటుంబపాలన అప్పుడు గుర్తుకు రాలేదా అంటూ ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి సాధించిన 1600 కోట్లు ప్రొసిడింగ్‌లకే పరిమితమయ్యాయని అన్నారు. నిధులు లేకుండానే అభివృద్ధి పనులు ప్రారంభించారని, బిల్లురాక కాంట్రాక్టర్లు ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. అప్పుల బాధలు తాళలేక కాంట్రాక్టర్ చనిపోయాడని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 7నెలల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని, మీ ఐదేళ్ల పాలనలో ఏం అభివృద్ధి చేశారో బహిరంగ చర్చకు సిద్ధమా అంటూ సవాల్ విసిరారు. తాండూరు అభివృద్ధికి ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డి కట్టుబడి ఉన్నారని తెలిపారు. ఆరు గ్యారెంటీలతో పాటు 7వ గ్యారెంటీగా అభివృద్ధి చేస్తానని చెప్పారని గుర్తుచేశారు. ఇచ్చిన హామీ కోసం బషీరాబాద్‌లో ప్రభుత్వ కాలేజీలో అధ్యాపకులను భర్తీ చేశారని తెలిపారు. ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని ప్రాజెక్టులు, చిలక వాగు అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. అక్రమ ఇసుక రవాణా అరికట్టి ప్రభుత్వానికి సుమారు రూ.2కోట్ల అధాయం సమకూర్చారని తెలిపారు. త్వరలో ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు రుణమాఫీ, రైతు బరోసా కింద అందరికి న్యాయం చేసేలా ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిద మండలాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు సిఎం సహాయనిధి వరం
చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్ల, జులై 13 ప్రభాతవార్త : సీఎం సహాయనిధి నిరుపేదలకు వరమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద 80 మంది లబ్ధిదారులకు రూ. 26లక్షల96వేల విలువగల చెక్కులను స్థానిక నాయకులతో కలిసి పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సీఎం సహాయనిధిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తానని తెలిపారు. అర్హులైన ప్రతిఒక్కరికి ఆరు గ్యారంటీలు అందేలా కృషిచేస్తానని వివరించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి,సీనియర్ నాయకులు సున్నపు వసంతం, మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి,మాజీ వైస్ ఎంపిపి కర్నె శివప్రసాద్, టిపిసిసి సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి,ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసీలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదలకు సమన్యాయం

కాంగ్రెస్ పార్టీతోనే పేదప్రజలకు సమన్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు తోట చంద్రశేఖర్ , ఆలూర్ మాజీ ఉపసర్పంచ్ కసిరె వెంకటేష్, బీసిసెల్ మండల అధ్యక్షులు ఎదిరే రాములు ఎమ్మెల్యే కాలె యాదయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

భక్తులకు అన్నదానం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు, జర్నలిస్టు ఖాజాపాష.

అన్నదానం మహా గొప్ప వరం
మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు

షాద్‌నగర్, జూలై 13, (ప్రభాతవార్త) : దానాల్లోకెల్ల అన్నదానం చాలా గొప్పదని, ఎన్ని దానాలు చేసిన ఇంకా కావాలి అన్నట్లు ఉంటుంది కాని ఒక్క అన్నదానంలోనే కడుపు నిండా తిన్న వ్యక్తి ఇంకా చాలు నీ కడుపు చల్లంగా ఉండాలని మనసారా దీవిస్తారని మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు అన్నదానం యొక్క ప్రముఖ్యతను వివరించారు. శనివారం ఫరూఖ్‌నగర్ మండల కేంద్రంలోని జానంపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పట్టణానికి చెందిన జర్నలిస్టు కేపీ ఖాజపాష భక్తులకు ఆలయ కార్యనిర్వహకుల ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు భక్తులకు అన్నదానం చేసి అన్నదానం యొక్క గొప్పతనాన్ని వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... అన్నం పరబ్రహ్మ స్వరూపమని పట్టడన్నం పెడితే చాలు ఆనందంతో నీ కడుపు చల్లంగా ఉండాలని దీవిస్తారని అన్నారు. భోజనం చేసేటపుడు అది మనకోసమేనని, రుచుల కోసమని భోజనం చేయకూడదని కేవలం లోక కళ్యాణము కోసమే భోజనం చేస్తున్నామన్న భావనతో భుజించాలన్నారు. పరోపకారం చేయడం ఎంతో ముఖ్యమని పరోపకారం చేసే సమయంలో వాటిని చెప్పుకోకూడదని అన్నారు. అన్నదాన కార్యక్రమం చేపట్టడం ఎంతో గొప్ప విషయమని అలాంటి అన్నదానాన్ని జర్నలిస్టు కేపీ చేపట్టడం అభినందనీయమని అన్నారు. ఇలాంటి అవకాశం అందరికి రాదని ఇదీ పూర్వజన్మ సుకృతమని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, పట్టణ ప్రముఖులు, జర్నలిస్టులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి
మాజీ వైఎస్ ఎంపిపి కర్నె శివప్రసాద్

చేవెళ్ల, జులై 13 ప్రభాతవార్త : ఉచిత వైద్య శిభిరాలు ప్రజలు వినియోగించుకోవాలని మాజీ వైస్ ఎంపిపి కర్నె శివ ప్రసాద్ అన్నారు. చేవెళ్ల మండల పరిదిలోని ఊరెళ్ల, మొండివాగు గ్రామాల్లో పట్నం మహేందర్‌రెడ్డి ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉచిత వైద్య శిబిరం నిరుపేద ప్రజలకు బాగా ఉపయోగపడుతుందని అన్నారు. పట్నం మహేందర్ రెడ్డి ఆసుపత్రి వారు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

ఈ వైద్య శిబిరంలో వివిధ రకాల పరీక్షలు చేసి సామాన్య ప్రజలకు సేవలు చేయడమే కాకుండా మందులు ఉచితంగా అందించారని, ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం వారి సేవలు ఎన్నటికి మరువలేనివని, అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జహంగీర్, మాజీ ఉపసర్పంచ్ విఠలయ్య, నాయకులు ప్రభు, కుమార్,రఫిక్, అబ్జల్,మాజీ వార్డు సభ్యులు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లకు వెంటనే నిధులు కేటాయించాలి
సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య

సమావేశంలో మాట్లాడుతున్న పాలమాకుల జంగయ్య

కొందుర్గు, జూలై 13, (ప్రభాతవార్త) : ఇండ్లు లేని నిరుపేదలను గుర్తించి వారికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి వాటి నిర్మాణం కోసం నిధులను మంజూరు చేయాలని సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశ్వారు. శనివారం మండల పరిధిలోని రాంచంద్రాపూర్‌లో నిర్వహించిన మండల నిర్మాణ కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన కోరారు. ఇంకా గత ప్రభుత్వం అక్కడక్కడ నిర్మించి వదిలిపెట్టిన డబుల్ బెడ్ రూంలను పూర్తి చేసి లబ్ధిదారులను గుర్తించి పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఒక గుర్తు మీద గెల్చిన ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీలోకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేర్చుకొని గత ప్రభుత్వం చేసిన తప్పునే చేస్తుందన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను చేర్చుకునే ఉత్సహం ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో చూపిస్తే బాగుంటుందని ఆయన ప్రభుత్వానికి సూచించారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బుద్దుల జంగయ్య, నాయకులు బాగళ్ల నర్సింహ్మ, జిల్లెళ్ల వెంకటేష్, మచ్చ కృష్ణ, చిలకమ్మ తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ మండల కార్యదర్శిగా బాగళ్ల నర్సింహ్మ

కొందుర్గు, జూలై 13, (ప్రభాతవార్త) : సీపీఐమండల నూతన కార్యదర్శిగా బాగళ్ల నర్సింహ్మ కార్యవర్గ సభ్యులుగా జి.యాదయ్య, సురేష్, భూపాల్, బోయ బందెమ్మ, బాలకృష్ణయ్యతో పాటు 15 మందిని కార్యవర్గ సభ్యులుగా జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య ప్రకటించారు. ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాటం చేసి పార్టీ బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తానని నూతన కార్యయదర్శిగా ఎన్నికైన బాగాళ్ల నర్సింహ్మ తెలిపారు.

కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి : హంసరాజ్

తుకారాంగేట్,కొండారెడ్డి పార్కును పరిశీలిస్తున్న బిజెపి నేతలు హంసరాజ్, జిహెచ్ఎంసి ఏఈ తదితరులు

అడ్డగుట్ట,జూలై 13 ప్రభాతవార్త: కాలుష్య నివారణకు పార్కులను అభివృద్ధి చేయాలని అడ్డగుట్ట బిజెపి నేత జి.హంసరాజ్ తెలిపారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు తుకారాంగేట్ కొండా రెడ్డి పార్కును అభివృద్ధి చేయాలని జిహెచ్ఎంసి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు బిజెపి ఎస్సీ మోర్చా మహంకాలి జిల్లా అధికార ప్రతినిధి గాజుల హంసరాజ్ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ దృష్టికి తీసుకెళ్ళాడు. కేంద్ర మంత్రి ఆదేశాల మేరకు ఏఈ పార్కును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలుష్య నివారణకు చెట్లను పెంచడంతో పాటు పార్కు అభివృద్ధి పర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ సలీమ్ తదితరులు పాల్గొన్నారు.

డిజిపికి అభినందనలు తెలిపిన ఆర్టీసి మాజీ చైర్మన్ సంజీవరెడ్డి

తెలంగాణ రాష్ట్ర డిజిపి జితేందర్‌ను అభినందిస్తున్న ఆర్టీసి మాజీ చైర్మన్ కొత్త సంజీవరెడ్డి తదితరులు

కంటోన్మెంట్,జూలై 13 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర డిజిపిగా జితేం దర్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శనివారం కంటోన్మెంట్‌ని యోజకవర్గానికి చెందిన ఆర్టీసి మాజీ చైర్మన్ కొత్త సంజీవరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి సంఘటితంగా ఉద్యమించాలి : సిపిఎం

అడ్డగుట్ట,జూలై 13 ప్రభాతవార్త: గ్రేటర్‌లోని వివిధ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న రోడ్లు, డ్రైనేజీ, మంచినీరు, విద్యుత్ వంటి మౌళిక సదుపాయాల పరిష్కారానికి సంఘటితంగా ఉద్యమించాలని గ్రేటర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సిపిఎం తలపెట్టిన బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా శనివారం అడ్డగుట్ట ఏ-సెక్షన్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. నగర శివారు ప్రాంతాల్లో నిర్మించిన డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లల్లో కరెంట్, మంచినీరు, రోడ్లు, లిఫ్ట్ సదుపాయాలు వెంటనే కల్పించాలన్నారు. సంవత్సరాల తరబడి మురికివాడల్లో నివాసం ఉంటున్న ఇండ్లులేని నిరుపేదలకు డబుల్‌బెడ్‌రూమ్, ఇందిరమ్మ ఇండ్లు కెటాయించాలన్నారు. అర్హులైన నిరుపేదలకు తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సికింద్రాబాద్ కన్వీనర్ ఎం.అజయ్ బాబు, నాయకులు ఆర్.మల్లేశ్, బాలయ్య, ఎం.గోపాల్, మధు, ఎల్లయ్య, ఫాతీమా తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అంటే సముద్రం లాంటిది

-రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి

వేం నరేందర్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

కెపిహెచ్‌బి కాలనీ, జూలై 13, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి అందరికీ అవకాశాలు కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి హామీ ఇచ్చారు. కూకట్‌పల్లి ఇంచార్జీ బండి రమేష్ సూచనలతో శనివారం కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో నెలకొన్న సమస్యల గురించి ఆయనకు వివరించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులతో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను చూసి ఇతర పార్టీలకు చెందిన ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని దీని మూలంగా కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఏమి ఇబ్బంది కలగదని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన వారికి విడుదల వారీగా పదవులు వస్తాయని, ఇతర పార్టీ నేతలు చేరినంత మాత్రాన ఎప్పటి నుండో ఉన్న కాంగ్రెస్ నేతలకు పదవులు రావని అపోహ ఉండకూడదని ఈ సందర్భంగా తేల్చిచెప్పారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి, తూము వేణు, సంజీవరావు, మైకల్, లక్ష్మణ్, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, సునీల్ యాదవ్, రాఘవేంద్రరావు, పుష్పరెడ్డి, విట్టల్‌రెడ్డి, తూము సంతోష్‌కుమార్, దిండి అరవింద్‌రెడ్డి, శ్రీకాంత్ పటేల్, పులి శివాగౌడ్, ఫణీంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్, నూతన పనులను త్వరలో చేపడతాం

-ఎమ్మెల్యే వివేకానంద

ఎమ్మెల్యేను కలిసిన స్థానికులు

నిజాంపేట్, జూలై 13, ప్రభాతవార్త

పెండింగ్‌లో ఉన్న పనులతో పాటు నూతన పనులను త్వరలో చేపడతామని ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. శనివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లిలోని కావ్య ఎవెన్యూ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానందను కలిసి కాలనీలో నెలకొన్న భూగర్భ డ్రైనేజీ సమస్యలను, నూతన రోడ్డు నిర్మాణ పనులపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్‌తో నిలిచిపోయిన పనులను త్వరితగతి పూర్తి చేసి నూతనంగా చేపట్టవలసిన పనులపై వ్యయ ప్రణాళికలు రూపొందించి త్వరలోనే పనులు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు విజయ్ కుమార్, కార్యదర్శి ప్రసన్నబాబు, కోశాధికారి రామకృష్ణ, సంక్షేమ సంఘం సభ్యులు ప్రసాద్, శ్రీకాంత్, వి.ఎన్.చారి, ఎస్.మురళి, కె.మురళి, సరిత, సుదర్శన్‌చారి పాల్గొన్నారు.

హనుమాన్ స్ట్రీట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రాజు

మెహిదీపట్నం, జూలై 13, ప్రభాతవార్త : కార్వాన్ హనుమాన్ స్ట్రీట్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా నామని రాజు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. శనివారం కార్వాన్‌లోని బ్రహ్మంగారి దేవాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశంలో సభ్యులు పాల్గొని నామని రాజును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..హనుమాన్ స్ట్రీట్ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని, సభ్యులందరి సహకారం తప్పనిసరిగా ఉండాలని కోరారు. తన ఎన్నికకు సహకరించిన సభ్యులందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సభ్యులందరు నూతన అధ్యక్షునికి శాలువాకప్పి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ముత్యాల భాస్కర్, శశిధర్, ప్రేమాచారి, కూరాకుల క్రిష్ణ, రమేష్ చారి, వంశీ, శ్రీనివాస్, రంగాచారి, అమరేందర్, శ్రీమన్నారాయణ, రమేష్‌లు ఉన్నారు.

భూ కబ్జాదారుడు ప్రేమ్‌సాగర్‌రావు నుండి మా ప్లాట్‌లను రక్షించండి

-కృష్ణానగర్ ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు

ధర్నాలో మాట్లాడుతున్న కృష్ణానగర్ ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు

ధర్నాచౌక్, జూలై 13, ప్రభాతవార్త: భూ కబ్జాదారుడు ప్రేమ్ సాగర్‌రావు నుండి తమ ప్లాట్‌లను రక్షించి, తమకు న్యాయం చేయాలని కృష్ణానగర్ ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. శనివారం కృష్ణానగర్ ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఇందిరాపార్కు ధర్నా చౌక్‌లో బాధితులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ ధర్నానుద్దేసించి సొసైటీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి జి.బి.రెడ్డి తదితరులు మాట్లాడుతూ 1983లో తాము కొనుగోలు చేసిన స్థలాలను 200 సంవత్సరంలో ప్రస్తుత మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు తమ సొసైటీలోని కొంతమందిని బెదిరించి 150 ప్లాటులను కొనుగోలు చేశారని తెలిపారు. అంతటితో ఆగకుండా మార్కెట్ ధరలతో సంబంధం లేకుండా తాము చెప్పిన ధరలకే ప్లాట్లు విక్రయించాలని దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. తమ స్థలాలలో ఎవరైనా ఇళ్ల కట్టుకోవటానికి పునాదులు వేసేందుకు ప్రయత్నిస్తే స్థానిక రెవెన్యూ అధికారులను, పోలీసులను అడ్డుపెట్టుకుని దౌర్జన్యంగా గూండాలను పెట్టి నిర్మాణాలను కూల్చివేస్తూ అక్కడ ఉన్నవారిని బెదిరిస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంపై ఎన్నిసార్లు రెవెన్యూ అధికారులను, పోలీసులను ఆశ్రయించినా వారు ప్రేమ్‌సాగర్‌రావుకే వత్తాసు పలుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి స్పందించి, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు బారినుండి తమ స్థలాలను, తమను రక్షించాలని కోరారు. ప్రేమ్ సాగర్‌రావు కొనుగోలు చేసిన 150 స్థలాలతో తమకు సంబంధం లేదని, మిగతా 556 మంది ప్లాట్ యజమానులకు తమ స్థలాలలో ఇళ్ల కట్టుకునే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు సత్యనారాయణ, కోశాధికారి ప్రకాష్, మీడియా ఇన్‌చార్జి కోటిరెడ్డి, సభ్యులు వెంకటరెడ్డి, పరశురాములు, సోల్మాన్, రాంబాబు మరియు ఇతర సభ్యులు, బాధితులు పాల్గొన్నారు.

దోమల నివారణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి : కొంతం దీపిక

కంటోన్మెంట్,జూలై 13 ప్రభాతవార్త: ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు వర్షం నీరు, మురుగునీరు నిల్వకుండా ప్రత్యేక శ్రద్ధతీసుకోవాలని మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక తెలిపారు. శనివారం సికింద్రాబాద్ వెస్లీ హై స్కూల్‌లో జిహెచ్ఎంసీ ఎంటమాలజీ నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మలేరియా, డెంగ్యూ, దోమల నివారణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఎసమ్మయ్య, శానిటేషన్ డిఈ శ్రీనివాస్, సూపర్‌వైజర్ ధన గౌడ్, జవాన్, నర్సింగ్‌రావ్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి పాండురంగ విఠలేశ్వర ఆలయంలో బ్రహ్మోత్సవ వేడుకలు

కంటోన్మెంట్,జూలై 13 ప్రభాతవార్త: సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలోని రెజిమెంటల్ బజార్‌లో ప్రసిద్ధిగాంచిన శ్రీ పాండు రంగ విఠలేశ్వర వెంకటాద్రి స్వామి దేవాలయంలో ఆదివారం నుంచి ఈ నెల 18 వరకు తొలి ఏకాదశి ఏకాదశి బ్రహ్మోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు ఆలయ ఈఓ జి.సత్య నారాయణ, చైర్మన్ రాజు సింగ్‌లు తెలిపారు. శనివారం ఆలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ తొలి ఏకాదశి బ్రహ్మోత్సవ వేడుకలకు మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్, మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపికలతో పాటు వివిధ పార్టీల నాయకులు,భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేయనున్నట్లు తెలిపారు. ఈ నెల 16న తిరు కళ్యాణం,17న తొలి ఏకాదశి, 18న అన్న ప్రసాద వితరణ వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు బి.విక్రమ్,కె.అజయ్ ఆనంద్, రాపోలు సోమయ్య, గంబీరావ్ పేట భాగ్య, ఎం.సాయితేజ్, సందీప్‌కుమార్, ప్రధాన అర్చకులు రాజగోపాల చారిలు పాల్గొన్నారు.

ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణం ఎంతో విజయవంతంగా జరిగింది : ఈఓ అంజనీదేవి

సమావేశంలో పాల్గొన్న ఆలయ కమిటీ సభ్యులు

సంజీవరెడ్డి నగర్, జూలై 13, ప్రభాతవార్త

బల్కంపేట శ్రీ ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానంలో జరిగిన అమ్మవారి కళ్యాణం ఎంతో వైభవంగా జరిగిందని దేవస్థానం ఈఓ కె.అంజనీదేవి, చైర్మన్ సాయిబాబాగౌడ్‌లు పేర్కొన్నారు. శనివారం వారు మీడియాతో మాట్లాడుతూ అమ్మవారి కళ్యాణోత్సవం, రథోత్సవం అంరంగ వైభవంగా లక్షలాదిమంది భక్తులతో విజయవంతంగా అవ్వటానికి సహాయ సహకారాలు అందించిన జీహెచ్ఎంసి, విద్యుత్, దేవాదాయశాఖ, శాంతి భద్రతలకు తోడ్పాటుగా నిలిచిన లా అండ్ ఆర్డర్ పోలీసు శాఖ సిబ్బందికి, ట్రాఫిక్ సిబ్బందికి, ఆర్అండ్‌బి, వాటర్ వర్క్స్, సమాచార శాఖ, అగ్నిమాపకశాఖ అధికారులకు ఇతర అన్ని శాఖల అధికారులకు ఆలయ సిబ్బందికి, వాలంటీర్లకు, దాతలకు, స్వచ్ఛంద సంస్థల వారికి, సేవా కార్యక్రమాలు నిర్వహించినవారికి, ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా సిబ్బందికివ, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించిన అందరికీ ప్రత్యేక అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు.

ఏపి ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన శ్రీపతి సతీష్ కుమార్

సంజీవరెడ్డి నగర్, జూలై 13, ప్రభాతవార్త

సనత్‌నగర్ నియోజకవర్గానికి చెందిన తెలంగాణ టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీపతి సతీష్ కుమార్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుదును విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసే దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.

ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి : చైర్‌పర్సన్ క్రిష్ణవేణిక్రిష్ణ

దుండిగల్, జూలై 13 ప్రభాతవార్త: దుండిగల్ పురపాలిక సంఘం పరిధి బహదూర్‌పల్లి డబుల్‌బెడ్‌రూం వద్ద నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమానికి చైర్‌పర్సన్ క్రిష్ణవేణిక్రిష్ణ ముఖ్య అతిథి విచ్చేసి మొక్కలు నాటడంతో పాటు స్థానికులకు మొక్కలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటాలన్నారు. రోజురోజుకు పెరుగుతున్న కాలుష్య నివారణ పచ్చదనం పెంపుతో సాధ్యమన్నారు. నాటిన ప్రతి మొక్కను కాపాడుకున్నప్పుడే తగిన ఫలితాలు దక్కుతాయని తెలిపారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ పద్మారావు, కమీషనర్ సత్యనారాయణరావు, కౌన్సిలర్ భరత్‌కుమార్,నాయకులు శ్రీను, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

మౌలిక వసతులకు అధిక ప్రాధాన్యత

- కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ

దుండిగల్, జూలై 13 ప్రభాతవార్త: దుండిగల్ పురపాలిక సంఘం పరిధిలోని వివిధ కాలనీలకు చెందిన నాయకులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు శనివారం బిఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఆయా ప్రాంతాల్లో నెలకొన్న విద్యుత్, భూగర్భడ్రైనేజీ, వరదనీరు నాలాలు, త్రాగునీరు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాలు అందజేశారు. స్పందించిన క్రిష్ణ మాట్లాడుతూ ఆయా కాలనీల్లో ప్రజావసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించేందుకు అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు పేర్కొన్నారు. సంబంధితశాఖ అధికారులతో మాట్లాడి సమస్యలను వీలైనంత త్వరితంగా పరిష్కరిస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు, కాలనీల సంక్షేమసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

త్వరలో 'రాజ్యాంగ పరిరక్షణ యాత్ర'

సైఫాబాద్, జూలై 13 ప్రభాతవార్త: రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రజలు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని అంబేద్కర్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు చేపూరి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజల పక్షాన ఆందోళనలు చేపట్టవలసి వస్తుందని హెచ్చరించారు. పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం శనివారం పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా చేపూరి రాజు మాట్లాడుతూ వచ్చే జిహెచ్ఎంసి ఎన్నికల నాటికి రాష్ట్రంలోనూ, నగరంలోనూ పార్టీని బలోపేతం చేసి ఎన్నికల్లో పోటీ చేస్తామన్నారు. ఇందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే రాష్ట్రంలో పార్టీ సభ్యత్వం 50 వేలకుపైగా దాటిందని, సభ్యత్వాన్ని మరింతగా పెంచడానికి కృషి చేస్తామన్నారు. త్వరలో పార్టీ భవిష్యత్ కార్యక్రమాన్ని ప్రకటిస్తామని, పార్టీ ఆధ్వర్యంలో 'రాజ్యాంగ పరిరక్షణ యాత్ర' పేరిట రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి ప్రజలకు రాజ్యాంగ హక్కులు, అధికరణలు, స్వేచ్ఛా, సమానత్వం తదితర అంశాలపై అవగాహన కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వాడాల భాస్కర్, అంజయ్య, బి.శ్రీనివాస్‌మాదిగ, లింగస్వామి మాదిగ, షేక్ మహబూబ్ పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేసిన వారిని అరెస్టు చేయాలి

ప్రసంగిస్తున్న బహుజన సాహిత్య అకాడమి జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ

చిక్కడపల్లి, జూలై 13 ప్రభాతవార్త: క్లౌడ్ టెక్నో అనే కంపెనీ స్టాట్‌లోన్ అనే పేరుతో మల్టీలెవెల్ ఆన్‌లైన్ మార్కెటింగ్ ద్వారా ప్రజలను మోసం చేసిన ఆ సంస్థ యాజమాన్యాన్ని వెంటనే అరెస్టు చేయాలని బహుజన సాహిత్య అకాడమి జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ డిమాండ్ చేశారు. శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో సామాన్య బాధితుల సేవా సంఘం జాతీయ అధ్యక్షుడు డాక్టర్ తోట సురేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు కురపాటి నాగేశ్వర రావు, మహిళా అధ్యక్షురాలు ఎస్.మనోహర తదితులు పాల్గొన్నారు. నల్లా రాధాకృష్ణ మాట్లాడుతూ ఆ సంస్థ యజమానులైన కాకుమాను క్రాంతికుమార్, కొండవీటి సాయి ప్రశాంత్, నారిశెట్టి పావనీ, నాశెట్టి సురేష్, పిఆర్ ఎం.ప్రసాద్, వంశీకృష్ణలను వెంటనే అరెసున్ట చేయాలని, వారుసేకరించిన సుమారుగా రూ.150కోట్ల నిధులను సీజ్ చేసి బాధితులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ సంస్థలోని కొంతమంది నిధులు ఇంకొక కొత్త కంపెనీ ఏర్పాటు చేసి మళ్లీ కొత్త వారిని మోసం చేసేందుకు పాల్పడుతున్నందున (పైతాన నెట్‌వర్క్ అనే కొత్త సంస్థ)వెంటనే చర్యలు తీసుకోవాలని,బాధితులకు న్యాయం చేయ కుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.

మంచినీటి సమస్య పరిష్కారానికి కృషి : మేయర్

మంచినీటి సమస్యపై జల మండలి అధికారులతో చర్చిస్తున్న బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ మేయర్ లతాగౌడ్.

నార్సింగి, జూలై 13 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలో మంచినీటి సమస్య పరిష్కారం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్ తెలిపారు. శనివారం కార్పోరేషన్ పరిధిలోని సంపుల వద్దకు జల మండలి అధికారులను పిలిపించి లోప్రెషర్ నీటిని వదిలితే ప్రజలకు సరిపోవడం లేదని, నీటి క్వాంటిటీని పెంచి సరఫరా చేయాలని మేయర్ సూచించారు. సరిపడా మంచినీటిని సరఫరా చేస్తే నీటి బిల్లులు చెల్లించేందుకు మా కార్పోరేషన్ ప్రజలు సిద్దంగా ఉన్నారని, వారానికి రెండు మార్లు వదిలితే ప్రజలకు ఎలా సరిపోతాయని జల మండలి అధికారులను ప్రశ్నించారు. బూస్టర్లు పెట్టి, నీటి క్వాంటిటీని పెంచి సరఫరా చేయాలని, అవసరమైతే ఈ విషయంపై జల మండలి ఎండిని కలుస్తామని స్పష్టం చేశారు. ప్రజల ఇబ్బందులు తీర్చేందుకు నిరంతరం కష్టపడుతున్నామని మేయర్ లతాగౌడ్ తెలిపారు.

గంగపుత్రుల అభివృద్ధికై కృషి చేయాలి

-తెలంగాణ ప్రదేశ్‌గంగపుత్ర సంఘం నాయకుల విజ్ఞప్తి

ముషీరాబాద్, జూలై 13, ప్రభాతవార్త: నూతనంగా మత్స్య శాఖ ఛైర్మన్‌గా నియమితులైన మెట్టుసాయి తెలంగాణ రాష్ట్రంలో ఉన్న గంగపుత్రుల అభివృద్ధికై కృషి చేయాలని తెలంగాణ ప్రదేశ్‌గంగపుత్ర సంఘం నాయకులు కోరారు. శనివారం ఆ సంఘం అధ్యక్షులు గడప శ్రీహరి, అంబటి సుధాకర్‌ల ఆధ్వర్యంలో మెట్టుసాయిని కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 30లక్షల మంది గంగపుత్రులు ఉన్నారని, వారి సంక్షేమం కోసం హక్కుల సాదన కోసం తెలంగాణ ప్రదేశ్ గంగపుత్ర సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సర్దార్ ఏ.ఎల్.మల్లయ్య అహర్నిశలూ కృషి చేశారని గుర్తుచేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం గంగపుత్రుల సంక్షేమాన్ని విస్మరించిందని ఆరోపించారు. గంగపుత్ర కులవృత్తిపై ఆధారపడి జీవిస్తున్న వారి సమస్యలు పరిష్కరించి, వారికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చంద్రప్రకాష్, జి.శివరత్నం, ఎర్ర బాలయ్య, ఎరబోయిన మల్లేష్, అంబటి మల్లయ్య, సుధాకర్, కట్ట నర్సింగ్, రవి, అవినాష్, స్వర్ణలత, సంగీత, సునీత, భారతి, పద్మ, మంజుల లక్ష్మయ్య, గణేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

చట్ట సభలలో బిసిల రిజర్వేషన్‌ల కోసం 6న 'పార్లమెంట్ భవన్ ముట్టడి'

-రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య హెచ్చరిక

అభివాదం చేస్తున్న ఆర్.కృష్ణయ్య, గవ్వల భరత్‌కుమార్ తదితరులు

సైఫాబాద్, జూలై 13 ప్రభాతవార్త:

పార్లమెంట్‌లో బిసి బిల్లు ప్రవేశపెట్టి చట్ట సభలలో 50 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని, ప్రతి ఏడాది బడ్జెట్‌లో బిసిలకు రెండు లక్షల కోట్లు కేటాయించాలని, కేంద్రంలో బిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 6న వేలాది మంది బిసిలతో ఢిల్లీలో 'పార్లమెంట్ భవన్ ముట్టడి' ఆందోళన కార్యక్రమం చేపడుతున్నామని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య హెచ్చరించారు. ఈ ముట్టడి కార్యక్రమంలో ఏపి, తెలంగాణ, కర్ణాటక, ఉత్తరప్రదేశ్, తమిళనాడు తదితర రాష్ట్రాల నుంచి ఈ ముట్టడి కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జాతీయ బిసి యువజన సంఘం అధ్యక్షుడు గవ్వల భరత్‌కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని అన్ని ప్రతి పక్ష పార్టీల నాయకులు, కాంగ్రెస్, సమాజ్ వాది పార్టీ, రాష్ట్రీయ జనతాదళ్, డిఎంకె, అన్నా డిఎంకె, జనతాదళ్ తదితర పార్టీల నేతలను కూడా ఆహ్వానిస్తున్నామని చెప్పారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాలు గడిచినా బిసిలకు ఏ రంగంలో కూడా జనాభా దామాషా ప్రకారం వాటా దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బిసిలు దేశానికి ఉత్పత్తులు, సంపదను సృష్టిస్తున్నారని కాని సంపదను అనుభవించే హక్కు లేకుండా పోయిందని, అగ్రకులాలే సంపదను దోచుకుంటున్నాయని, అన్ని పదవులు వారే అనుభవిస్తున్నారని ఆరోపించారు. 45 లక్షల కోట్ల బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం కేవలం రెండు వేల కోట్లు కేటాయించి ముష్టివేసిందని, బిసిలంటే బిచ్చగాళ్ళు కాదని, దేశ పౌరులేనని అన్ని రంగాలలో జనాభా నిష్పత్తి ప్రకారం వాటా కల్పించాలని ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో బిసి బిల్లును ప్రవేశపెట్టి చట్ట సభలలో 50 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో నాయకులు రాజ్‌కుమార్, పగిళ్ల సతీష్, ప్రవీణ్ ముదిరాజ్, విశాల్ పటేల్, లోకేష్, గిరధర్, శ్రీధర్, సాయి, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

- లైసెన్స్‌బోర్డు మాజీ సభ్యులు నక్క యాదగిరి

హైదరాబాద్,జూలై 13,ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ల సమస్యలను పరిష్కరించాలని ముఖ్యంగా సమయానికి ఎల్‌సిలు ఇచ్చేవిధంగా చొరవ తీసుకోవాలని తెలంగాణ ఎలక్ట్రికల్ లైసెన్స్‌బోర్డు మాజీ సభ్యులు నక్క యాదగిరి అన్నారు. ఈమేరకు శనివారం బాల్‌నగర్‌లోని ఒహోటల్‌లో తెలంగాణ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జిసిరెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రవేట్ సెక్టార్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టర్లు వాళ్లు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. దీనికి నక్కాయాదిగిరి హాజరై మాట్లాడుతూ ప్రైవేట్ సెక్టార్‌లోగాని, గవర్నమెంట్ సెక్టార్‌లోగానీ ఇండస్ట్రియల్ సెక్టార్‌లోగాని, కమర్షియల్ కాంప్లెక్స్‌లో గానీ ఏరంగంలో పనిచేసినా కాంట్రాక్టర్ అనేవ్యక్తి ఎలక్ట్రికల్ లైసెన్స్ బోర్డు ద్వారా లైసెన్స్ పొందాలని సూచించారు. అలాగే ఒక్కొక్క ప్రాంతానికి ఒక్కోరోజు ఎల్‌సిలు ఇచ్చేవిధంగా టిజిఎస్‌పిడిసిఎల్ సిఎండీ ఉత్తర్వులు జారీ చేయాలని విన్నవించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు జిసి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్న ఎలక్ట్రిసిటీ స్టోర్‌లో ఒక మెటీరియల్ ఉంటే ఇంకో మెటీరియల్ లేకపోవడంతో కాంట్రాక్టర్లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం దీనిపై దృష్టిపెట్టి సరైన సమయంలో మెటీరియల్ అందేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారగోని శ్రీనివాస్ గౌడ్ మాటాత్లడుతూ ప్రైవైట్ సెక్టార్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టర్లకు స్పెషలైజేషన్ ఉండాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో లైసెన్సింగ్ బోర్డు సభ్యులు నేమాల బెనర్జీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు అలూరి మహేందర్, మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.ప్రదీప్‌రెడ్డి, జీడిమెట్ల డివిజన్ అధ్యక్షులు వెంకటరెడ్డి, సికింద్రాబాద్ జనరల్ సెక్రటరీ ఆశోక్, జి.ఛక్రధర్‌రావు, పుల్లారావు, రవీందర్ గౌడ్, కనకాచారి, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నక్కాయాదగిరి, జి.సిరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

సైకాలజిస్ట్‌ల భరోసా, భద్రత కోసం 'సైకాలజిస్ట్‌ల కౌన్సిల్' అవసరం

-డా.సముద్రాల వేణుగోపాలాచారి సూచన

అవార్డు గ్రహీతలతో వేణుగోపాలాచారి, వెంకటరత్నం తదితరులు

సైఫాబాద్, జూలై 13 ప్రభాతవార్త: ప్రస్తుతం సమాజంలో మానసిక ఆరోగ్యం అంత్యంత కీలకమని ఆదిశగా పనిచేస్తున్న సైకాలజిస్ట్‌ల సేవలు అభినందనీయమని, సైకాలజిస్ట్‌లకు భరోసా, భద్రత కల్పించడానికి 'సైకాలజిస్ట్‌ల కౌన్సిల్' ఎంతో అవసరమని కేంద్ర మాజీ మంత్రి డా.సముద్రాల వేణుగోపాలాచారి చెప్పారు. సమాజంలో పెరిగిపోతున్న విపరీత ధోరణులకు ముఖ్యంగా మానసిక ఆరోగ్యం లేకపోవడమేనని, సమాజంలో మానసిక ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. తెలంగాణ సైకాలజిస్ట్‌ల అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో జరిగిన టిపిఏ అవార్డ్స్ ప్రదానోత్సవం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. నేడు సమాజంలో పురుషులు, స్త్రీలు ఎంతో వత్తిడికి గురవుతున్నారని దైనందిన జీవితంలో మానసిక ప్రశాంత కోసం యోగ, ప్రాణాయామాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. జాతీయ మహిళా కమిషన్ మాజీ సలహాదారు డా.త్రిపురాన వెంకటరత్నం మాట్లాడుతూ...మహిళల భవిష్యత్తుకు భరోసా ఇవ్వడానికి ప్రస్తుతం సమాజంలో కౌన్సిలింగ్ అత్యంత ప్రాధాన్యత కలిగియున్నదన్నారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మోతుకూరి రాంచందర్ మాట్లాడుతూ తమ సంఘం గత 7 సంవత్సరాలుగా సమాజంలోని మానసిక రుగ్మతలను నిర్మూలించడానికి అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, ఉచితంగా కౌన్సిలింగ్ చేపట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి 15 మంది మహిళా సైకాలజిస్టులకు పది మంది సైకాలజిస్ట్‌లకు అవార్డులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నటుడు కె.వి.ప్రదీప్, డాక్టర్ హరిణి, డాక్టర్ శేఖర్‌రెడ్డి, వెంపటి రాజు, శ్రీపూజ, సుధాకర్, శ్రీదేవి, క్రిష్ణసాహితి, రోజా, అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

భాగ్యనగర్ హౌసింగ్ సొసైటి సభ్యులకు ప్రభుత్వం న్యాయం చేయాలి

సైఫాబాద్, జూలై 13 ప్రభాతవార్త: భాగ్యనగర్ తెలంగాణ ఎన్‌జివొ (గచ్చిబౌలి) మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ నాయకుల అక్రమాలపై ప్రభుత్వం న్యాయ విచారణ జరిపించి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని గచ్చిబౌలి ఎన్‌జివొ ఇళ్ళ స్థలాల సాధన సమితి కోరింది. ఈ మేరకు శనివారం బషీర్‌బాగ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సమితి అధ్యక్షుడు పాండురంగారావు, ప్రధాన కార్యదర్శి నర్సింగ్‌రావు మాట్లాడుతూ 2008లో నాటి ప్రభుత్వం ఏపి ఎన్‌జివొ (గచ్చిబౌలి) మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ (ప్రస్తుత భాగ్యనగర్ తెలంగాణ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటి)కి శేరిలింగంపల్లి మండలంలోని గోపన్నపల్లిలో సర్వే నెంబరు 36, 37లలో 189.11 ఎకరాల భూమిని కేటాయించిందని చెప్పారు. ఆ భూమిని ప్లాట్ల కింద అభివృద్ధి చేసి సీనియారిటి ప్రకారం సభ్యులకు కేటాయించవలసిఉండగా హౌసింగ్ సొసైటి నాయకులు ముత్యాల సత్యనారాయణగౌడ్, మరి కొందరూ అక్రమాలకు తెరలేపి అనర్హులకు సభ్యులుగా అవకాశం కల్పించి లాటరీ ద్వారా ఇళ్ళ స్థలాలను కేటాయించారని వారు ఆరోపించారు. దీనిని కొంత మంది సీనియర్ సభ్యులు కోర్టును ఆశ్రయించి స్టే తీసుకురావడం జరిగిందన్నారు. దీనిపై విజిలెన్స్ అధికారులు విచారణ జరిపి అక్రమాలు జరిగాయని తెల్చడం జరిగిందన్నారు. 2014లో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు సంవత్సరాలు గడుస్తున్నా ఇళ్ళు నిర్మించుకోలేదన్న కారణంతో సొసైటికి కేటాయించిన భూమిని ప్రభుత్వం స్వాదీనం చేసుకున్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై సొసైటి అధ్యక్షుడు ముత్యాల సత్యనారాయణగౌడ్ ఒక మాజీ మంత్రి అండదండలతో రెచ్చిపోయి అధికారులను బెదిరించి ఆ భూమిలో రేకుల షెడ్డు, కంపౌండ్ వాల్ నిర్మాణం చేసి మనకు ఇళ్ళ స్థలాలు వస్తున్నాయంటూ సొసైటి సభ్యుల నుంచి సుమారు 40 కోట్లకు పైగా వసూలు చేశారని వారు ఆరోపించారు. ప్రభుత్వం తక్షణమే ఈ ఇళ్ళ స్థలాల విషయంలో జోక్యం చేసుకుని ఒక ఐఎఎస్ అధికారితో కమిటీ వేసి విచారణ జరిపి సభ్యులకు న్యాయం చేయాలని వారు కోరారు.

సాయిని సన్మానించిన మాజీ కార్పొరేటర్ దపంతులు

గన్‌ఫౌండ్రి,జూలై 13ప్రభాతవార్త: రాష్ట్ర ఫిషర్ కార్పోరేషన్ చైర్మన్‌గా పదవి బాధ్యతలు స్వీకరించిన మెట్టుసాయిన్ని గోషామహల్ నియోకవర్గానికి చెందిన మాజీ కార్పోరేటర్ పి.మమత, సీనియర్ కాంగ్రెస్‌నాయకులుపి.సంతోష్‌గుప్తలు శాలువ కప్పి సన్మానించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసే వారికి తప్పకుండా గుర్తింపు ఇవ్వడం జరుగుతుందనే దానికి మెట్టుసాయి అన్నారు.10వ సంవత్సరాల పాటు కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం కష్టపడినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పేద,బడుగు వర్గాల సంక్షేమ కోసం ఎంతో కృషి చేస్తుందన్నారు.కాంగ్రెస్‌పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తామన్నారు.ఈకార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

రాహుల్, ప్రియాంక గాంధీ సేన కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయండి..

-రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,మైనార్టీ అధ్యక్షుడు మహ్మద్ ఫయాజ్.

రాహుల్ ప్రియాంక గాంధీ సేన కాంగ్రెస్ తరుపున నియమితులైన వారికి నియామక పత్రాలు అందిస్తున్న మహ్మద్ ఫయాజ్.

బేగంపేట జూలై 13,ప్రభాతవార్త

తెలంగాణా రాష్ట్రంలో రాహుల్ ప్రియాంక గాంధీ సేన (కాంగ్రెస్)బలోపేతానికి మరింత కృషి చేయాలని రాహుల్ ప్రియాంక గాంధీ సేన (కాంగ్రెస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మైనార్టీ అధ్యక్షులు మహ్మద్ ఫయాజ్ అన్నారు.శనివారం బేగంపేటలో మహ్మద్ ఫయాజ్ నూతనంగా ఎంపిక చేసిన సభ్యులకు నియామక పత్రాలను అందజేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని,పేద,బడుగు బలహీన,మైనార్టీ వర్గాల వారికి కావాల్సిన సహాయ సహకారాలను రాహుల్ ప్రియాంక గాంధీ సేన (కాంగ్రెస్)తరుపున వారికి అందించి అండగా నిలవాలని కోరారు.తాజాగా రాహుల్ ప్రియాంక గాంధీ సేన (కాంగ్రెస్) గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షులుగా వాజిద్‌ఖాన్,ఉపాధ్యక్షులుగా షేక్ ఆరీఫ్,యూత్ ప్రెసిడెంట్‌గా ఒర్సు అశోక్,జాయింట్ సెక్రటరీగా షేక్ మహబూబ్ పాషా,వైస్ ప్రెసిడెంట్‌గా షేక్ కాలెద్, సనత్ నగర్ నియోజకవర్గం మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ గా మహ్మద్ రియాజుద్దీన్,ప్రధాన కార్యదర్శిగా పల్లెబాలుస్వామి,సెక్రటరీగా గల్లా సరస్వతి తదితరులకు రాహుల్ ప్రియాంక గాంధీ సేన కాంగ్రెస్ తరుపున ఫయాజ్ నియామక పత్రాలను అందజేసారు.ఈ సందర్భంగా నూతన సభ్యులు మహ్మద్ ఫయాజ్‌ను శాలువాలు,పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

బోనాల శ్రీనివాస్‌కు సాహితీ వేత్తల సన్మానం

అఫ్జల్‌గంజ్,జూలై 13ప్రభాతవార్త:

ప్రముఖ రచయిత కోటిపల్లి సుబ్బారావు రచించిన శకుల శాస్త్ర సరస్వము శకునాలు వాటి ఫలితాలు గ్రంథ విష్కరణ కార్యక్రమంలో ప్రజా ఏక్తా జాతీయ పార్టీ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్ గుప్తను ఘనంగా సన్మానించారు.సభలో పాల్గొన్న ప్రజా ఏక్తా పార్టీ అధినేత బోనాల శ్రీనివాస్‌గుప్తను గానసభఅధ్యక్షులు డాక్టర్ కళా జనార్దనమూర్తి,ప్రముఖ జ్యోతిష్యులు సోమంచి సత్యనారాయణ,ఎం.దానసూర్యనారాయణ,నూనె వెంకటయ్య, టిడిపి నాయకులు కెడి దినేష్ తదితరులు పాల్గొన్నారు.

స్పీకర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాగారం మాజీ సర్పంచ్ కిరణ్ కుమార్‌రెడ్డి అనంతయ్య

వికారాబాద్ నుంచి నాగారం వరకు బస్సు సౌకర్యం కల్పించాలి

ధారూర్, జూలై 13, ప్రభాతవార్త: వికారాబాద్ నుంచి నాగారం వరకు బస్సు సౌకర్యం కల్పిం చాలని తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్‌కుమార్‌కు గ్రామ ప్రజలు శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికారాబాద్ వయా తగిగోపుల మైలారం మీదుగా బస్సు సౌకర్యం కల్పించాలని స్పీకర్‌ను కోరారు. గత ప్రభుత్వం హయాంలో ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోలేదని ప్రత్యేక చొరవ తీసుకుని మాగ్రామాలను కలుపుతూ బస్సు సౌకర్యం కల్పించాలని ఆయనను కోరారు. ఈ కార్యక్రమంలో నాగారం మాజీ సర్పంచ్ కిరణ్‌కుమార్‌రెడ్డి బిసి సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు అనంతయ్య ఏనుగుల శ్రీనివాస్ గోధుమగూడ మాజీ సర్పంచ్ తుకారాం నాయక్ నర్సింహులు గౌడ్ పాల్గొన్నారు.

అన్నోజిగూడ మీరాలం కుంట శుద్ధీకరణకు శ్రీకారం

అన్నోజిగూడ మీరాలం కుంట చెరువు శుద్ధీ కార్యక్రమంలో పాల్గొన్న చైర్మన్ కొండల్ రెడ్డితో పాటు ఇన్ఫోసిస్ ప్రతినిధులు

ఘట్‌కేసర్ రూరల్, జూలై 13, ప్రభాతవార్త: పోచారం మున్సిపల్ అన్నోజిగూడ మీరాలం కుంటలో పేరుకుపోయిన చెత్త, గుర్రం టెక్క ఆకును తొలగించే కార్యక్రమం చేపట్టినట్లు చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి తెలిపారు. శనివారం చైర్మన్ మున్సిపల్ సిబ్బందితో పాటు ఇన్ఫోసిస్ వారు సంయుక్తంగా చెరువు శుద్ధీ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. కుంటలో పేరుకుపోయిన చెత్తతో పాటు గుర్రం టెక్కను తొలగించి శుద్ధిచేయనున్నట్లు తెలిపారు. కుంటలోని బయటకు సాఫీగా వేళ్లేందుకు అవుట్‌లేట్ ఏర్పాటు చేయనున్నట్లు ఇన్ఫోసిస్ కంపెనీ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు వైస్ చైర్మన్ రెడ్యానా యక్, కమిషనర్ వేమారెడ్డి, కౌన్సిలర్లు జి. మహేశ్ కురుమ, నాయ కులు శేఖర్ ముదిరాజ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వాణి, ఇన్ఫోసిస్ కంపెనీ ప్రతినిధులు వెంకటేశ్, సంగం, వంశీ, కార్తీక్, రాజశేఖర్, ఆదిత్య తదితరులున్నారు.

నారపల్లిలో సీసీ రోడ్డు నిర్మాణ పనుల పర్యవేక్షణ

పోచారం మున్సిపల్ నారాపల్లిలో దాదాపు పది లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న సీసీరోడ్డు నిర్మాణ పనులను చైర్మన్ బి.కొండల్ రెడ్డి పరిశీలించినట్లు తెలిపారు. సీసీ రోడ్డు నిర్మాణ పనులు పరిశీలించిన వారిలో చైర్మన్‌తో పాటు ఇన్‌స్పెక్టర్ రంగనాయకులు, శ్రీనివాస్ తదితరులున్నారు.

పేదల ఇంటి నిర్మాణం కోసం స్టీల్ సిమెంట్ అందజేత

తలకొండపలి, జూలై 13, ప్రభాతవార్త: రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలో గుండెమోని బాలయ్య తండ్రి చంద్రయ్యకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇండ్ల నిర్మాణంలో భాగంగా శనివారం ని రుపేద కుటంబాలకు ఇంటి నిర్మాణం కోస భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ స్థానిక జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ట్రస్టు ద్వారా స్టీల్ సిమెంట్ ఇప్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ గారికి ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య వార్డు సభ్యులు మాజీ నూకం కోటేశ్వర్ రవికుమార్ నరసింహ రాజు తదితరులు పాల్గొన్నారు.

మైదుకూరు ఎమ్మెల్యేను కలిసిన శ్రీనివాస్‌యాదవ్

తలకొండపలి, జూలై 13, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ మైదుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు పుట్ట సుధాకర్ యాదవ్‌ను కల్వకుర్తి నియోజ కవర్గ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ ఎంపిపి సిఎల్ శ్రీనివాస్ యాదవ్ మర్యాద పూర్వకంగా శనివారం కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

టీజిఎస్ ఆర్‌టిసి లాజిస్టిక్ ఏజెంట్ల కోసం దరఖాస్తుల ఆహ్వానం

పరిగి, జూలై 13, ప్రభాతవార్త: ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని టీజీఎస్ ఆర్‌టిసి లాజిస్టిక్ ఏజెంట్ల కోసం దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు రంగారెడ్డి రీజియన్ ఏటిఎం రవీందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని పట్టణ మండల గ్రామణీ ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ లేదా ఆసక్తి గల వారికి సువర్ణ అవకాశం అని పేర్కొన్నారు. ఎవరైనా సరే పట్టణ ప్రాంతాలలో కేవలం 5000, మండల గ్రామీణ ప్రాంతాలలో కేవలం 1000 చెల్లించి ఆర్టీసీ లాజిస్టిక్స్ ఏజెన్సీ తీసుకోవచ్చని తెలిపారు.

పూర్తి వివరాల కోసం .. భానుప్రసాద్ (రంగారెడ్డి –హైదరాబాద్ కర్ణాటక మహారాష్ట్ర) కొరకు 9154298733 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని అలాగే పరిగి కుల్కచర్ల బొంరాస్‌పేట్ దేశాయిపేట గుర్మిట్కల్ యాదగిర్ కొరకు 9154298738 ఫోన్ నెంబర్‌క సంప్రదించాలన్నారు. తాండూర్ కొడంగల్ సెడం చించొలి పెద్దేముల్ ధారూర్ బంటారం కోట్‌పల్లి చేవెళ్ల నవాబుపేట మన్నెగూడ మొయినాబాద్ శంకర్‌పల్లి కొరకు 9154298740 ఫోన్ నెంబర్‌కు సంప్రదించాలని కోరారు.

బెంచ్మార్క్‌కు రెండు రెట్లు దాటిన పిఎల్ అసెట్ మేనేజ్మెంట్

పిఎల్ అసెట్ మేనేజ్మెంట్ (ప్రభుదాస్ లిల్లాధర్ గ్రూప్ అసెట్ మేనేజ్మెంట్) గొప్ప వ్యూహం ఏక్యూయుఐ పిఎం ఎస్ అత్యుత్తమ పనితీరుతో దాని మొదటి వార్షికోత్సవాన్ని పూర్తి చేసుకుంది. భారతదేశం యొక్క అత్యుత్తమ పనితీరు గల ఫ్లెక్సిక్యాప్ మీ వ్యూహాలలో స్థిరంగా ర్యాంక్ పొందింది.



శివసేనారెడ్డిని సన్మానిస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

శివసేనారెడ్డికి ఘట్‌కేసర్ నాయకుల సన్మానం

ఘట్‌కేసర్, జూలై 13, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర క్రీడాప్రాధికార స ంస్థ చైర్మన్‌గా ప్రమాణ స్వీకార ం చేసిన శివసేనారెడ్డిని ఘట్‌కేసర్ నాయకులు కలిశారు. యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం స్పోర్ట్స్ ఆథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్‌గా నియమించగా శనివారం ఆయన ప్రమాణ స్వీకారం చేశారు. ఈసందర్భంగా ఘట్‌కేసర్ నుంచి పలువురు యూత్ కాంగ్రెస్ నాయకులు వెళ్లి శివసేనారెడ్డిని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. మేడ్చల్ నియోజకర్గ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి మామిండ్ల కార్తీక్‌యాదవ్, ఘట్‌కేసర్ మున్సిపల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, మండల అధ్యక్షులు కేశపావుల వినోద్‌కుమార్, ఎన్‌ఎస్‌యుఐ మేడ్చల్ అధ్యక్షుల చందుపట్ల సాయిచరణ్‌రెడ్డి, సీనియర్ నాయకులు బొక్క సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాంత్‌గౌడ్‌కు మహేశ్‌గౌడ్ శుభాకాంక్షలు

శ్రీకాంత్‌గౌడ్‌ను పుష్పగుచ్ఛం అందజేస్తున్న మహేశ్‌గౌడ్ తదితరులు

ఘట్‌కేసర్, జూలై 13, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన నూతి శ్రీకాంత్‌గౌడ్‌కు మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ సీనియర్ నేత నూతి శ్రీకాంత్‌గౌడ్‌ను రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించింది. చైర్మన్‌గా శ్రీకాంత్‌గౌడ్ పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో శ్రీకాంత్‌గౌడ్‌ను సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో ఓబీసీ సెల్ రాష్ట్ర సమన్వయకర్త పవన్‌గౌడ్, మేడ్చల్ జిల్లా ఓబీసీ మోర్చ అధ్యక్షులు రవి ముదిరాజ్, ఎన్‌ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి మోహన్, ఎదులాబాద్ గ్రామ మాజీ అధ్యక్షులు బింగి రాజేందర్‌గౌడ్, ఘట్‌కేసర్ పట్టణ మాజీ అధ్యక్షులు మెరుగు నరేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తరగతిగదుల నిర్మాణ పనులు ప్రారంభం

తరగతి గదుల నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్

ఘట్‌కేసర్, జూలై 13, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో రెండు తరగతి గదుల నిర్మాణానికి మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ భూమిపూజ చేశారు. పీఎంఎస్‌హెచ్‌ఆర్ఐ పథకం కింద (రైజింగ్ ఇండియా కోసం ప్రధానమంత్రి పాఠశాలలు) మంజూరైన నిధులతో రెండు గదులు నిర్మించేందుకు మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్య యాదవ్ కొబ్బరికాయలు కొట్టి పనులను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ నస్రీన్‌సుల్తానా, ప్రధానోపాధ్యాయులు కొమిరెడ్డి పాపిరెడ్డి, నాయకులు ఎండి.సిరాజుద్దీన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గురుకుల్ విద్యాసంస్థ సందర్శన..

ఘట్‌కేసర్ గురుకుల్ విద్యాసంస్థను మునిస్పల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ సందర్శించారు. ఈసందర్భంగా ఆమె టీచర్లను, విద్యార్థులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. 9, 10 తరగతుల్లో ఉపాధ్యాయులు, విద్యార్థుల కొరత ఉండటంతో తొమ్మిదో తరగతి చదువుతున్న ఒకరు , పదవ తరగతి చదువుతున్న నలుగురు విద్యార్థులను తల్లిదండ్రులతో చర్చించిన తర్వాత జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో చేర్పించారు. గురుకుల్‌లో నీటి సమస్య ఉండటంతో ఒక బోరు వేయించాలని ప్రిన్సిపాల్ కోరడంతో మున్సి పల్ నుంచి వేయిస్తామని ఆమె హామీ ఇచ్చారు. కౌన్సిలర్ కుతాడి రవీందర్, ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి, మాజీ వార్డుసభ్యులు బర్ల దేవేందర్ తదితరులు ఉన్నారు.

దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి: పావని

చెట్టేరుకుంటలో ఆయిల్‌బాల్స్ వేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్

ఘట్‌కేసర్, జూలై 13, ప్రభాతవార్త: ప్రస్తుత వర్షాకాలంలో అంటురోగాలు ప్రబలకుండా సిబ్బంది తగిన నివారణ చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్‌పరస్న్ ముల్లి పావని జంగయ్యయాదవ్ సూచించారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్ రోడ్డులోని చెట్టేరుకుంట చెరువు వద్ద 'ఫ్రైడే' కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె చెరువులో దోమల నివారణకు గాను ఆయిల్‌బాల్స్ వేశారు. ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా చేసుకోవాలని ఎక్కడ కూడా నీటి నిల్వ ఉండకుండా చేయాలని, పరిసరాల పరిశుభ్రతను ప్రతిఒక్కరూ పాటించాలని ఆమె సూచించారు. ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ సైదులు, కౌన్సిలర్ కొమ్మగోని రమాదేవి మహిపాల్‌గౌడ్, పారిశుధ్య ఇన్‌స్పెక్టర్ శ్రీను, పర్యావరణ ఇంజనీర్ రాజేశ్, యోగేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

సభాపతిని కలిసిన మండల నాయకులు

నవాబుపేట, జూలై 13, ప్రభాతవార్త: అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను శనివారం మండల నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. బొకేలు అందించి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనుల కోసం చర్చించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య సీనియర్ నాయకులు లింగంపల్లి రంగారెడ్డి సామ వెంకట్‌రెడ్డి యువనాయకులు గణపురం ప్రసాద్‌కుమార్ దాన నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

పాత్రికేయ విలువలకు వన్నె తేవాలి

ఉమ్మడి మండలాల మాజీ ఎంపిపి శివశంకర్‌గౌడ్

నందిగామ, జూలై 13, ప్రభాతవార్త: అనునిత్యం ప్రజల మధ్య ఉంటూ తమకు పరిచయమైన గత పది సంవత్సరాల కాలంలో అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలు దరికి చేర్చడంలో జర్నలిస్టులు విజయం సాధించారని వారి పాత్ర కీలకమైందని నందిగామ ఉమ్మడి మండలాలల మాజీ ఎంపిపి ఎం శివశంకర్‌గౌడ్ స ్పష్టం చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ ప్రపంచాన్ని గడగడ లాడించిన కరోనా లాక్‌డౌన్‌లో ప్రాణాలకు తెగించి ప్రజలకు సేవలు అందించడంలో జర్నలిస్టులుచూపిన చొరవ మరిచిపోలేని దని అన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య అనుసంధాన కర్తలుగా పనిచేస్తూ ప్రగతికి బాటలు వేసిన వారి సేవలు అభినందనీయం అన్నారు. ఫోర్త్ ఎస్టేట్‌గా జర్నలిస్టులు ప్రజాస్వామ్యాన్ని కాపాడడంలో ప్రముఖ పాత్ర పోషించడం గర్వ కారణం అన్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తా

శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయానికి హుండీ విరాళంగా అందజేస్తున్న పిఏసిఎస్ చైర్మన్ రామిడి ప్రభాకర్‌రెడ్డి

కీసర, జులై13, ప్రభాతవార్త: ఆలయాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని మండల పిఏసిఎస్ చైర్మన్ రామిడి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శనివారం కీసంలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయానికి హుండీ విరాళంగా అందజేశారు. ఆలయంలో కొత్తగా ఏర్పాటు చేసిన హుండీకి పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్‌లు బెలిదె రమేష గుప్తా, రాయిల శ్రావణ్ కుమార్ గుప్తా, మాజీ పిఏసిఎస్ చైర్మన్ గుర్రం లక్ష్మారెడ్డి, అర్చకులు మహానంద శర్మ, భక్తులు నల్ల వెంకట్‌రెడ్డి, నూకలగూడెం సత్తిరెడ్డి, తంగలపల్లి వెంకటేష్, మిట్టపల్లి రాఘవేందర్, బలిజ రాజిరెడ్డి, జూపల్లి అశోక్, శీలం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కరెంటు సమస్యలు లేకుండా చూస్తా : హరిబాబు

నాగారం మున్సిపాలిటీ సాయి సంజీవని కాలనీలో నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ని ప్రారంభించిన కౌన్సిలర్ వంగ హరిబాబు

కీసర, జులై13, ప్రభాతవార్త: కరెంటు సమస్యలు తలెత్తకుండా చూస్తానని నాగారం మున్సిపల్ 18వ వార్డు కౌన్సిలర్ వంగ హరిబాబు అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని సాయిసంజీవిని కాలనీలో నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజలకు 24 గంటలు కరెంటు ఇవ్వడమే కాకుండా 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటును అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. కాలనీలో ఎవరికి ఏ సమస్య వచ్చినా ముందుండి తీరుస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్య క్షులు విజయ్, లైన్‌మెన్‌లు శ్రీకాంత్, నవీన్, బాబు, కాలనీ సభ్యులు ధనుంజయ, లక్ష్మీ ప్రసాద్, రమేష్, కిషోర్, చందన్, రమేష్ బాబు, కిరణ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం మహాగొప్పది

చీర్యాల లక్ష్మీనృసింహ్మా స్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

కీసర, జులై13, ప్రభాతవార్త: అన్ని దానాల్లో కెల్ల అన్నదానం మహాగొప్పదని శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీనృసింహ్మాస్వామి ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ అన్నారు. ప్రతి శనివారం శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీనృసింహ్మా స్వామి చారిటబుల్ ట్రస్టు ఆద్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని అన్నదాన కార్యక్రమంలో పాల్గొంటున్నారని ఆలయ చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త శ్రీ హరిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వర్షాకాలంలో సిజనల్ వ్యాధులతో జాగ్రత్త

ఆదిభట్ల జూలై13, ప్రభాతవార్త : రాష్ట్రంలో వర్షాకాలం మొదలయ్యింది. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వాతావరణ మార్పుల కారణంగా సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. ఒకరి నుండి ఒకరికి సులభంగా వ్యాధులు సక్రమించే అవకాశం ఉండడంతో సరైన జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు. ముఖ్యంగా చిన్న పిల్లల విషయంలో మరింత జాగ్రత్త గా ఉండాలని అంటున్నారు. ఈగల దోమల ద్వారా వేగంగా ఈ వ్యాధులు వ్యాపిస్తాయని ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలి. రోగాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు ఎప్పటికప్పుడు తీసుకోవాలి. వర్షాకాలంలో వీలైనంత ఆరోగ్యకరమైన ఆహారాన్ని మాత్రమే తీసుకో వాలని వైద్యులు సూచిస్తున్నారు. జంక్ ఫుడ్‌లు ఆరుబయట లభించే ఆహార పదార్థాలను వీలైనంత దూరంగా ఉండాలి. ఈగలు ,దోమలు ఇతర కీటకాలు స్వీట్ ఫుడ్‌పై ఎక్కువగా వాడడం వల్ల ఫుడ్ పాయిజన్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది. అందుకే బయటి ఆహార పదార్థాల జోలికి వెళ్లకూడదని వైద్యులు సూచిస్తున్నారు. వాతావరణంలో ఏర్పడిన మాకు వాళ్ల ఆరోగ్యం కొంత గందరగోళంగా ఉంటుంది. చిన్న పిల్లలో రోగ నిరోధక శక్తి తక్కువగా ఉండటం వల్ల సులభంగా పిల్లలు జబ్బుల భారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. వర్షాకాలంలో కురిసే వర్షాల వల్ల ఈగలు దోమలు ,రోగ కారక క్రిములు వృద్ధి చెందుతాయి. వీటి వల్ల జలుబు దగ్గు జ్వరం డెంగ్యూ మలేరియా వంటి వ్యాధులు సక్రమిస్తాయి.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు :

-వర్షాకాలంలో వైరస్ బ్యాక్టీరియా వ్యాప్తికి అనుకూలం కావున తరచూ చేతులను శుభ్రం చేసుకుంటూ పొడిగా ఉంచుకోవాలి
-వైరల్ ఫీవర్ శ్వాసకోస ఉజ్జయిస్తాయి కావున తగ్గినప్పుడు తుమ్మినప్పుడు నోటిని చేత్తో అడ్డుకోవాలి
-కూరగాయలు పండ్లు బాగా కడిగిన తర్వాతే తీసుకోవాలి
-నిల్వ చేసిన ఆహార పదార్థాలు కాకుండా తాజాగా వండిన ఆహారం మాత్రమే తీసుకోవాలి
-ఇంటి పరిసరాల్లో చెత్తాచెదారం లేకుండా చూసుకోవాలి, రోజుల తరబడి నీల్లు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు తొలగించాలి
-తాగునీరు విషయంలో కూడా జాగ్రత్తలు తీసుకోవాలి, ఎల్లప్పుడూ కాచి చల్లార్చిన నీళ్ల మాత్రమే తాగాలి
-సాధ్యమైనంత వరకు వర్షంలో తడవకుండా చూసుకోవాలి
-ఆరోగ్యకరమైన పౌష్టికాహారం మాత్రమే తీసుకోవాలి
-వాంతులు జ్వరం విరోచనాలు వంటి లక్షణాలు కనిపిసేనత తక్షణమే వైద్యులను సంప్రదించాలి.

నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ ప్రకటించాలి

-సహకార సంఘం డైరెక్టర్ మక్కపల్లి స్వరూప శ్రీనివాస్

యాచారం జూలై13, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ ప్రకటించి వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలని సహకార సంఘం డైరెక్టర్ మక్కపల్లి స్వరూప శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యువజనులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని ఎన్నికల హామీ ప్రకారం జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఆయా శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులు అన్నింటికి నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా లక్షలాదిమంది నిరుద్యోగుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఉద్యోగ నియమకాలు వెంటనే చేపట్టాలన్నారు. ప్రభుత్వం నిరుద్యోగ యువతను నిర్లక్ష్యం చేయకుండా నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకంగా ఉద్యోగాల నియమకాలు చేపట్టాలన్నారు. గ్రూప్స్ పోస్టులను పెంచి భర్తీ చేయాలన్నారు. అదేవిధంగా గురుకుల విద్యా సంస్థలో వివిధ కేటగిరిల్లో కొత్తగా ఉద్యోగాలు పొందిన అభ్యర్థులకు పోస్టింగ్స్ ఇవ్వలేదని ఉద్యోగ నియామక పత్రాలు అందుకొని దాదాపు నాలుగు నెలలు గడుస్తున్నా వారికి పోస్టింగ్ ఉత్తర్వులు ఇవ్వలేదని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పోస్టింగులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

ఆదిభట్ల జూలై13, ప్రభాతవార్త : ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని మంచాల మండల పరిధిలో పిసి తండాకు చెందిన మెగావత్ గమ్యా నాయక్ 16వేల రూపాయలు, రాము నాయక్‌కు 47 వేల రూపాయల చెక్కులను చైర్మన్ టిపిసిసి సభ్యులు మర్రి నిరంజన్ రెడ్డి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి సహకారంతో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మర్రి నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మెగావత్ గణేష్, వినోద్ కుమార్, ప్రేమ్ కుమార్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేస్తున్న మర్రి నిరంజన్‌రెడ్డి

చెరువు నీటి కాలువను కాపాడాలి

మేడ్చల్ తహసీల్దార్ పట్టించుకోవడం లేదు : జిల్లా కాంగ్రెస్ ఓబిసి సెల్ అధ్యక్షుడు రవి ముదిరాజ్

మేడ్చల్, జూలై 13, ప్రభాతవార్త : చెరువు నీటి నాలా కాలువను కబ్జా చేస్తున్న మేడ్చల్ తహసీల్దార్ పట్టించుకోకపోవడంలో ఆంతర్యమేమిటని జిల్లా కాంగ్రెస్ ఓబిసి సెల్ అధ్యక్షుడు రవి ముదిరాజ్ అన్నాడు. మేడ్చల్ శనివారం ఆయన కబ్జాకు గురైన స్థలం వద్ద విలేకరులతో మాట్లాడుతూ మండల పరిధిలోని సుతారిగూడ గ్రామ పరిధిలోని మేడ్చల్ చెక్‌పోస్టు వెళ్లే దారిలో ఉన్న చెరువు నీరు బయటకు పోయే నాలా కాలువను పటేల్ కంపనీ యాజమాన్యం కబ్జా చేసి వెంచర్ చేస్తున్నారని ఆరోపించాడు. చెరువు శిఖం భూమిని యదేచ్ఛగా కబ్జా చేస్తున్న అధికారులు చూసిచూడనట్లు పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నా రని అన్నాడు. చెరువు నిండిన అనంతరం ఔట్ వాటర్ వెళ్లే నాలా కాలవ శిఖం స్థలాన్ని కాపా డాలేని అధికారులు సమాదానం చెప్పాలని డిమాండ్ చేశాడు. సెట్ బ్యాక్ లేకుండా నాలా స్థలాన్నికబ్జా చేసి మట్టితో పూర్తిగా పూడ్చివేసి ప్లాట్లు చేస్తున్నా తహసీల్దార్ ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించాడు. ప్రభుత్వ భూమిని కాపాడే అధికారే పట్టించుకోకపోతే ఇక ప్రజలకు దిక్కెవరని, ఈ విష యంలో చూసి చేడనట్లు వ్యవహరిస్తున్న అదికారుల తీరుతో ప్రభుత్వ భూమి కబ్జా అవుతున్నదని, వెంటనేఉన్నతాదికారులు స్పందించి కబ్జాకు గురైన నాలా స్థలాన్ని కాపాడి, కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాడు.

విద్యుత్‌షాక్ తగిలి ఆవు మృతి

కొందుర్గు, జూలై 13, (ప్రభాతవార్త) : మేత మేస్తున్న ఆవు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి అక్కడిక్కడే మృతి చెందినట్లు పర్వతాపూర్ గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తుల కథనం ప్రకారం శనివారం ఉదయం గ్రామ చివరన గ్రామానికి చెందిన డబ్బు శంకరయ్యకు చెందిన సుమారు 90వేల విలువ గల ఆవు మేత మేస్తుండగా ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి అక్కడిక్కడే మృతి చెందినట్లు తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంచే ఏర్పాటు చేయాలని ఎన్నిసార్లు విద్యుత్ అధికారులకు తెలిపిన పట్టించుకోలేదని ఆరోపించారు. పశు పోషణతోనే కుటుంబాన్ని నడిపే డబ్బు శంకరయ్యకు ఆవు చనిపోతే బ్రతుకే బారం అవుతుందని వెంటనే విద్యుత్ అధికారులు స్పందించి బాధితునికి ఆర్థిక సహాయం చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.



ఆవు వద్ద రోదిస్తున్న రైతు శంకరయ్య

IN THE COURT OF THE HON'BLE V ADDL, DISTRICT JUDGE R.R. DISTRICT, AT: L.B. NAGAR
O.S. No. 488 of 2022
Between:
Tanda Suryanarayana Goud ...Petitioner/Plaintiff
AND
Anthigalla Narsing Rao and others ...Respondents/Defendants
To,
Anthigalla Laxmamma W/o. Late Anthigalla Gandaiah, Age 50 years, Occ: Agriculture, R/o. H.No.5-132, Janwada Village, Shankarpalli Mandal, Ranga Reddy District-500075, Telangana.
...DEFENDANT NO.3
Please take notices that the above named Plaintiff instituted the above suit against the Defendants No.1 to 3 for Specific performance in respect of suit schedule property land in Sy.No. 27/AA(ఆ), admeasuring Ac.0-07 gts, (Out of Ac.0-34guntas) and in Sy.No. 27/E (ఇ), admeasuring Ac.0-07 gts (Out of Ac.0-17guntas), and in Sy.No. 27/EE (ఈ), admeasuring Ac.0-06 gts, (Out of Ac.O-17 guntas)Total an Extent of Ac.0-20 guntas, situated at Mirzaguda Village, Chandanagar Revenue Village, Moinabad Mandal, Ranga Reddy District. The said suit along with I.A.No.227 of 2022 is posted to **05.08.2024** for your appearance. Therefore, make it convenient to present yourself either in person or through authorized agent before the above mentioned Court at 10.30 A.M. on 05.08.2024. Otherwise the matter will be decided in ex-parte.
(BY ORDER OF THE COURT)
YADAGIRI. M
P. VENKATESH
Advocates
Office# 9-1-33/18, Prashanth Nagar, Langerhouse, Hyderabad.
Counsel for Petitioner/Plaintiff

తిరుపతిరెడ్డిని సన్మానిస్తున్న తండావాసులు

మొత్కులబండ తండాలో తీరనున్న విద్యుత్ సమస్య
తిరుపతిరెడ్డిని సన్మానించిన తండావాసులు

కొడంగల్, జూలై 13(ప్రభాతవార్త) కొడంగల్ మండలం టేకులకోడ్ గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామం మొత్కులబండ తండాలో గతకొన్ని ఏళ్లుగా వేధిస్తున్న విద్యుత్ సమస్య సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి సహకారంతో తీరనుందని కాంగ్రెస్ ఎస్టీసెల్ అధ్యక్షులు తార్యానాయక్ తెలిపారు. గతంలో తండాలో సింగిల్ ఫేస్ కరెంటు సరఫరా అవుతుండడంతో విద్యుత్ సమస్య తీవ్రంగా ఉండేది. విద్యుత్ సమస్యపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతో పాటు కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి సహకారంతో త్రీఫేస్ కరెంట్ మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం పనులు పూర్తి కావడంతో విద్యుత్ సమస్య తీరనుందని తెలిపారు. ఈక్రమంలో శనివారం తార్యానాయక్ ఆధ్వర్యంలో తండావాసులు హైదరాబాద్‌లోని తిరుపతిరెడ్డి స్వగృహంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా తండావాసులు సమ్యానాయక్, గోపాలనాయక్, నర్స్యనాయక్, సికింద్రనాయక్, అంజిలప్ప తదితరులున్నారు.

విద్యుత్ షాక్‌తో గేదె మృత్యువాత
ప్రభుత్వం ఆదుకోవాలని రైతు విజ్ఞప్తి

యాలాల జూలై 13,ప్రభాతవార్త : విద్యుత్ షాక్ గురై ఓ గేదె మృత్యువాత పడింది. ఈ సంఘటన యాలాల మండలంలోని పగిడియాల్ గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి... పగిడియాల్ గ్రామానికి చెందిన ముక్కిడినర్సిములు అనే రైతుకు చెందిన గేదెను గడ్డి మేతకోసం గ్రామానికి దగ్గర్లోనే ఓ పొలం వద్దకు తీసుకెళ్లాడు. అక్కడ విద్యుత్ స్తంభానికి వేలాడిన కరెంటు తీగకు గేదె తగలడంతో విద్యుత్ షాక్ తగిలిఅక్కడిక్కడే మృత్యువాత పడింది. మూస్సూ ఉండగానే తమ గేదె కరెంటుషాక్‌కు గురైందని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశారు. మృత్యువాత పడ్డ గేదె విలువ సుమారు రూ.80వేలు ఉంటుందని రైతు తెలిపారు. ప్రభుత్వం తమను ఆర్థికంగా ఆదుకోవాలని ఆయన కోరారు.

బ్యాటరీల చోరీ

చిన్నశంకరంపేట, జూలై 13,ప్రభాతవార్త: మండల పరిధి కొర్విపల్లి గ్రామంలో మూడు ట్రాక్టర్ బ్యాటరీలను గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెళ్లినట్లు రైతు నారాయణగౌడ్ తెలిపారు. కొర్విపల్లి గ్రామానికి చెందిన ఎల్లం, శ్రీకాంత్, మరో రైతు శుక్రవారం సాయంత్రం పొలాలను దున్ని వారి ట్రాక్టర్లను వ్యవసాయ పొలం వద్ద ఉంచి ఇంటికి వెళ్లారు. శనివారం ఉదయం ట్రాక్టర్లను తీసుకెళ్లడానికి వచ్చివారికి బ్యాటరీలు చోరీకి గురైనట్లు గుర్తించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

బదిలీ ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలి
-టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగారం శ్రీనివాస్

సంగారెడ్డిలో సమావేశం అయిన టిపిటిఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్

సంగారెడ్డి టౌన్, జులై 13, ప్రభాతవార్త: బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని టిపిటిఎఫ్ రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు వై అశోక్‌కుమార్, నాగారం శ్రీనివాస్‌లు డిమాండ్ చేశారు. శనివారం సంగారెడ్డిలో ఉపాధ్యాయ భవన్‌లో టిపిటిఎఫ్ జిల్లా కమిటి సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు వై అశోక్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై జిల్లా అధ్యక్షులు నాగారం శ్రీనివాస్‌తో కలిసి మాట్లాడుతూ లెఫ్ట్‌ఓవర్ ఖాళీలలో తదుపరి సీనియర్ ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇవ్వాలన్నారు. బదిలీలలో ఐచ్చికాలలో జరిగిన పొరపాట్లను సవరించి ఉపాధ్యాయులకు న్యాయం చేయాలన్నారు. జిల్లాలో అక్రమ సస్పెన్షన్‌లను నివారించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న జిపిఎఫ్, టిఎస్ జిఎల్ఐ బిల్లులు వెంటనే చెల్లించాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర కౌన్సిలర్లు సంజీవయ్య, రాజారెడ్డి, సోమశేఖర్, నాగేశ్వర్, జీవన్‌రావు, కంరోద్దిన్, జిల్లా ఉపాధ్యక్షులు జనార్ధన్‌రెడ్డి, నాసర్ పటేల్, విజయభాస్కర్, పాండురంగారెడ్డి, దుర్గం నర్సింలు, అశోక్‌కుమార్, బాబురావు ఇర్షాద్, జగదీశ్వరయ్య, దీపక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఐఐసి చైర్మన్‌ను సన్మానించిన చైర్మన్ షేక్ ఖదీర్

రామచంద్రాపురం, జులై 13, ప్రభాతవార్త: రాష్ట్ర ఐఐసి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన తూర్పు నిర్మల జయప్రకాశ్‌రెడ్డిని పట్టణానికి చెందిన ఏకే ఫౌండేషన్ చైర్మన్ షేక్ అబ్దుల్ ఖదర్ శనివారం మర్యాద పూర్వకంగా కలుసుకుని సన్మానించారు. హైద్రాబాద్‌లోని కార్యాలయంలో నిర్మల జగ్గారెడ్డిని కలుసుకుని శాలువాతో సత్కరించి పూల బొకేనే అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో షేక్ అబ్దుల్ గని, కాంగ్రెస్ నాయకులు చాంద్ పాషా, షేక్ అబ్దుల్ ఖయూం తదితరులు ఉన్నారు.

ఎల్లమ్మ చెరువు బ్యూటిఫికేషన్‌కు రూ.20కోట్లు మంజూరు

హుస్నాబాద్‌రూరల్, జూలై13, ప్రభాతవార్త హుస్నాబాద్‌లోని ఎల్లమ్మ చెరువును పర్యటక కేంద్రంగా మార్చడంతో పాటు పట్టణంలోని జంక్షన్‌ల అభివృద్ధి కోసం రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ టియూఎఫ్ఐడిసి నిధుల నుండి శుక్రవారం రోజున రూ 20కోట్ల రూపాయలు మంజూరు చేశారు. హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువుతో పాటు జంక్షన్‌ల అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్‌కు శనివారం హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు స్థానిక ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం(పాలాభిషేకం) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు కొంకటి నళినిరవి, బోజు రమాదేవి రవిందర్, కోమటి స్వర్ణలత, పున్న లావణ్యసది, చిత్తారి పద్మరవిందర్, మ్యాదరబోయిన శ్రీనివాస్, బొల్లి కల్పన శ్రీనివాస్, వల్లపు రాజు, వాల సుప్రజనవీన్‌రావు, కోఆప్షన్ సభ్యులు శంకర్‌రెడ్డి, ఎండి అయూబ్ పాల్గొన్నారు.

కెజిబివి పాఠశాల ప్రారంభించకపోతే ఆమరణ దీక్ష

నిరసన తెలుపుతున్న మండల బిఆర్ఎస్ నాయకులు

కడ్తాల్, జులై 13 ప్రభాతవార్త : మండల కేంద్రంలో కెజిబివి ఆశ్రమ పాఠశాలను ప్రారంభించాలని నిరసిస్తూ నిరాహార దీక్షకు పిలుపునిచ్చిన కడ్తాల్ మండల బిఆర్ఎస్ పార్టీ 2024,25 విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు అయిపోవస్తున్న విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకోకుండా పాఠశాల ప్రారంభానికి నిర్లక్ష్యం వహిస్తున్న కల్వకుర్తి ఎమ్మెల్యే నారాయణరెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసే విధంగా నిరాహార దీక్ష చేపట్టడానికి అన్ని సిద్ధం చేసుకున్న పార్టీ కార్యక్రమాన్ని పోలీసుల సహాయంతో భగ్నం చేయడం జరిగింది. ఇలాంటి దుశ్చర్యలు ప్రజాస్వామ్య దేశంలో చేయడం అమానుషమని పార్టీ నాయకులు, కార్యకర్తలు మండిపడ్డారు. దేశంలో యువత చదువుకుంటేనే దేశం ముందుకు వెళుతుంది ఆ విషయాన్ని మరిచి కడ్తాల్ మండలంలోని కెజిబివి పాఠశాలను ఎందుకు ప్రారంభించకుండా మరిచిపోయారో అర్థం కావడం లేదని తెలిపారు. రంగారెడ్డి జిల్లా జనరల్ బాడీ మీటింగ్‌లో కూడా పాఠశాలలో నెలకొన్న విద్యుత్ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకుపోయి వెంటనే అప్పటి జడ్పీటిసి దశరథ్ నాయక్ పరిష్కరించడం కూడా జరిగింది. విద్యార్థుల భవిష్యత్తుతో రాజకీయం చేస్తున్న ఈ కాంగ్రెస్ నాయకులకు రాబోయే కాలంలో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. విద్యార్థుల పక్షాన రాజ్యాంగ బద్దంగా శాంతియుతంగా నిరాహార దీక్షలు చేస్తున్న మా నాయకులను పోలీస్ వారితో కట్టడి చేయించడం అరెస్టులు చేయడం తగదని తెలిపారు. అదేవిధంగా నిరాహార దీక్షకు పూనుకున్న విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి 17వ తేదీన ప్రారంభిస్తారని వార్తలు పంపించారు. ఆ విషయాన్ని బిఆర్ఎస్ పార్టీ కడ్తాల్ మండలశాఖ ఆహ్వానిస్తుందని తెలిపారు. 17 తేదీన ప్రారంభించకపోతే ఈ ఉద్యమాన్ని తీవ్రస్థాయికి తీసుకెళ్తామని వీలైతే విద్యార్థుల గురించి ఆమరణ నిరాహార దీక్ష చేయడానికి మా ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విద్యార్థుల భవిష్యత్తు గురించి వెనుకాడబోమని తెలియజేశారు. ఎమ్మెల్యేకు కార్పోరేట్ పాఠశాలల మీద ఉన్న మక్కువ ప్రభుత్వ పాఠశాలల మీద లేదని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వం మండలానికి మూడు కోట్ల యాభై లక్షలతో కెజిబివి పాఠశాలను మంజూరు చేసిందని తెలిపారు. ప్రారంభానికి సిద్ధంగా ఉన్న పాఠశాలను ప్రారంభించకుండా రాజకీయ చదరంగం ఆడుతున్నారని తెలిపారు. నిజంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక ఎమ్మెల్యేకు విద్యార్థులపై ప్రేమ ఉంటే వారి భవిష్యత్తు గురించి ఆలోచించి 17వ తేదీన ఖచ్చితంగా పాఠశాలను ప్రారంభించి వారి గౌరవాన్ని నిలబెట్టుకోవాలని వివరించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కంబాల పరమేష్, పిఎసిఎస్ ఛైర్మన్ వెంకటేష్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ జడ్పీటిసి జర్పుల దశరథ్‌నాయక్, వైస్ ఎంపిపి బావండ్లపల్లి ఆనంద్, మాజీ సర్పంచ్‌లు లక్ష్మీ నరసింహారెడ్డి, యాదయ్య, సులోచన సాయిలు, పూజదేవా, మాజీ ఎంపిపి సువాలి పంతు, మాజీ ఎంపిటిసిలు బొప్పిడి గోపాల్, ప్రియ రమేష్, నాయకులు నరసింహ, లాయక్ అలీ, రమణ, వెంకటేష్, సురేష్, లింగం, కొట్యశ్రీను, పాండు, రమేష్, మహేష్, కిషన్‌రాజు, జగన్, మోబిన్, అంజిత్, తిరుపతి, వినోద్, యాదగిరి, రతన్, వినోద్, రామకృష్ణ, బాబా దాస్యకృష్ణ, రాజు, వెంకటేష్, కృష్ణ, మహేష్, శ్రీకాంత్, అంజి, చందు, యాదగిరి, గణేష్, శివ, లచ్చిరాం, చెన్నయ్య, స్థానిక నాయకులు విద్యార్థి విభాగం నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్‌రెడ్డి, నరసింహా

ఈనెల 17న కెజిబివి పాఠశాల ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు పూర్తి

కడ్తాల్, జులై 13 ప్రభాతవార్త : మండల కేంద్రంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యాట నర్సింహ ఆధ్వర్యంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ, నాయకులు మాట్లాడుతూ కడ్తాల్ మండల కేంద్రంలోని రూ.3.50 కోట్లతో అధునాతన సదుపాయాలతో నూతనంగా నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ పాఠశాల భవనాన్ని ఈనెల 17న బుధవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి రాష్ట్ర ఐటి, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు, ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డా. మల్లురవి ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. కేజీబీవీ పాఠశాల భవన ప్రారంభ కార్యక్రమం అనంతరం సమావేశం ఉంటుందని పేర్కొన్నారు. ప్రారంభ కార్యక్రమానికి మంత్రి రానున్న నేపథ్యంలో పెద్ద ఎత్తున జన సమీకరణ చేస్తున్నట్లు కాంగ్రెస్ నేతలు తెలిపారు. రాష్ట్రప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తుందని కాంగ్రెస్ నేతలు తెలిపారు. ఈనాటి విద్యార్థులే రేపటి భావి భారత భవిష్యత్ అన్నారు. అన్ని విద్యా సంస్థల్లో విద్యార్థులకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు చెప్పారు. అలాగే కల్వకుర్తి నియోజకవర్గానికి రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పెద్దపీట వేస్తూ కల్వకుర్తి నియోజకవర్గంలో స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ ఏర్పాటుకూ కూడా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. రానున్న రోజుల్లో కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ పరంగా కృషి చేస్తామని తెలిపారు. సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిచ్చనాయక్, బిక్యానాయక్, హన్మానాయక్, శ్రీపతి శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, యాదయ్యగౌడ, లక్ష్మన్ నాయక్, జంగిర్‌బాబా, లక్ష్మయ్య, జోహార్‌లాల్, మల్లేష్‌గౌడ్, రామకృష్ణ, ఇమాన్‌బాబా, హిరసింగ్, శబ్బు పాల్గొన్నారు.

గుట్కా పాకెట్లను స్వాధీనం చేసుకున్న పోలీసులు

నిషేధిత గుట్కా పాకెట్లను విక్రయిస్తే చర్యలు : ఎస్ఐ

పెద్దేముల్, జులై 13, ప్రభాతవార్త ప్రభుత్వం నిషేదించిన గుట్కా పాకెట్లను విక్రయిస్తే చర్యలు తప్పవని పెద్దేముల్ ఎస్ఐ గిరి హెచ్చరించారు. ఎస్ఐగిరి తెలిపిన వివరాల ప్రకారం..శనివారం మండలంలోని సిద్దన్న మడుగుతాండా దగ్గర కానిస్టెబుల్లు మున్నయ్య, రవికుమార్ బ్లూకోల్ట్ విధులు నిర్వహిస్తుండగా తట్టెపల్లి నుంచి తాండూరు వైపు ప్యాసింజర్ ఆటో టిఎస్34టిబి6252లో రవాణ చేస్తుండగా అందులో కొన్ని అనుమానపు సంచులు కనబడగా అట్టి సంచులను తనిఖీ చేయగా మొత్తం 26855 గుట్కా పాకెట్లు లభించాయి. వాటి విలువ సుమారు 61 వేల530 రూపాయిలు ఉంటుందని అన్నారు. పాకెట్లను తరలిస్తున్న వ్యక్తి వికారాబాద్ జిల్లా యాలాల్ మండలం రాస్నం గ్రామానికి చెందిన అబ్దుల్ ఖరీం అని తెలిపారు. అబ్దుల్ ఖరీంను విచారించగా కర్ణాటక రాష్ట్రం కుంచారం నుంచి గుట్కా పాకెట్లను తీసుకువస్తున్నట్లు చెప్పారు. నిషేదిత గుట్కా పాకెట్లను తరలించిన, విక్రయించిన కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

మృతుడి కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలి
సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే.శ్రీనివాస్

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

పెద్దేముల్, జులై 13, ప్రబాతవార్త: విద్యుత్‌షాక్‌తో మృతిచెందిన పంచాయతీ కార్మికుడి కుటుంబానికి రూ.25 లక్షల నష్టపరిహారం చెల్లించి బాధితకుటుంబాన్ని ఆదుకోవాలని సిఐటియు జిల్లా ఉపాద్యాక్షులు కే.శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కే.శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 7 నెలలు కావస్తున్న పంచాయతీ కార్మికులకు ప్రమాదకరంగా ఉన్న జీవో 51ను రద్దు చేయకుండా నిర్లక్షం చేయడం వల్ల కార్మికులు అనేక ప్రమాదాల బారిన పడి చనిపోతున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. ఇందూరు గ్రామానికి చెందిన పంచాయతీ కార్మికుడు వెంకటప్ప విద్యుత్ షాక్‌తో మృతి చెందడంతో అతడి కుటుంబానికి రూ.25 లక్షల నష్టపరిహారం చెల్లించి, ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలనిడిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ స్పందించి భాధిత కుటుంబానికి న్యాయం చేసే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. మృతుడి భార్య సత్తెమ్మకు అంత్యక్రియల కోసం ప్రభుత్వం నుంచి రూ. 10 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ యంపిఓ రమేష్, మాజీ యంపిటిసి పటేల్ ప్రవీన్, అంబరప్ప, శ్రీనివాస్, చిన్న, శ్రీను బందెప్ప తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను పరామర్శించిన చైర్మెన్, వైస్ చైర్మెన్

విద్యార్థులను పరామర్శిస్తున్న చైర్మెన్, వైస్‌చైర్మెన్

పెద్దేముల్, జులై 13, ప్రభాతవార్త: పెద్దేముల్ మండలం కందనెల్లితాండాకు చెందిన విద్యార్థులు మద్యాహ్న భోజనం తిని వాంతులు చేసుకోవడంతోవారిని తాండూరు మాతాశిశు ఆరోగ్య కేంద్రంలో చేర్పించిన సంగతి తెలిసిందే. శనివారం తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డిఆదేశాల మేరకుకోటపల్లి మార్కెట్ కమిటి చైర్మెన్ జి.అంజయ్య, వైస్‌చైర్మెన్ ఎస్.నారాయన్‌రెడ్డి, తహసిల్దార్ కిషన్‌తో కలిసి విద్యార్థులను పరామర్శించి ఆరోగ్యపరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులుకోటపల్లి బందెప్ప, మంబాపూర్ మైపూస్ తదితరులు పాల్గొన్నారు.

నేడు సిద్దిపేటలో హరీష్‌రావు పర్యటన

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ఈనెల 14న సిద్దిపేటలో పర్యటించనున్నారు. ఉదయం 11 గంటలకు పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో నూతనంగా ప్రతిష్ఠించబడిన పోచమ్మ అమ్మవారిని దరి శ్చంచుకుంటారు. 11.30కి చిన్నగుండవెల్లిలో మాజీ ఎంపిపి మెరుపుల సరస్వతి విగ్రహాన్ని అవిష్కరిస్తారు. 1 గంటకు జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో టెన్త్‌లో 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు సన్మానం చేస్తారు. 3 గంటలకు వెంకటేశ్వర దేవాలయం వద్ద జగన్నాథ రథ యాత్ర ప్రారంభిస్తారు.

నేడు ఎంపి శెట్కార్‌కు సన్మానం

జహీరాబాద్, జులై 13, ప్రభాతవార్త: ఈ నెల 14వ తారీఖు జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేశ్‌కుమార్ శెట్కార్‌కు పట్టణంలోని బసవేశ్వర ఫంక్షన్ హాల్‌లో జహీరాబాద్ లింగాయత్ సమాజ్ ఆధ్వర్యంలో సన్మాన సభను ఏర్పాటు చేసినట్లు లింగాయత్ సమాజ్ అధ్యక్షులు రాజశేఖర్ శెట్కార్, ప్రధాన కార్యదర్శి రేకుళ్గి సుభాష్‌లు తెలిపారు.

వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎస్.నారాయన్‌రెడ్డి

ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం అభినందనీయం
మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ ఎస్.నారాయన్‌రెడ్డి

పెద్దేముల్, జులై 13, ప్రభాతవార్త: గ్రామీణ ప్రాంతాలలో పేద ప్రజల ఆరోగ్యం కోసం ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం అభినందనీయమనికోటపల్లి మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ ఎస్.నారాయన్‌రెడ్డి అన్నారు. సికింద్రాబాద్ మెథడిస్ట్ చర్చ్ అధ్వర్యంలో శనివారం పెద్దేముల్ మండలం మంబాపూర్‌లో చర్చి వద్ద నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎస్.నారాయన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్.నారాయన్‌రెడ్డిమాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు చేరువగా ఉచిత వైద్యం అందించి వారికి మందులు, మాత్రలు ఇవ్వడం హర్షనీయమని అన్నారు. ఉచిత వైద్యం అందించిన మెథడిస్ట్ చర్చి సభ్యులకు, వైద్యులకు అభినందనలు తెలిపారు. ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలనిఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పి.ప్రకాశం, మాజీ యంపిటిసి యాలటి శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు క్రిష్ణారెడ్డి, సి.ఆనందం, సిరత్నయ్య, యువనాయకులు మైపూస్, కిరణ్, మోహిద్, ముజాయిద్దిన్, డాక్టర్లు హేమలత, ప్రవీన్, హలేన్, రేవ.ఆర్, శామ్యుల్, కే.జనార్ధన్, జి.తిమోతి, మెథడిస్ట్ చర్చి అధ్యక్షులు వరకుమార్, పాస్టర్లు బి.సంపత్‌కుమార్, కే.విజయ్ కుమార్‌తదితరులు పాల్గొన్నారు.

జూన్ 15న సెక్రటేరియట్ ముట్టడిని జయప్రదం చేద్దాం
-బిసి సంక్షేమ సంఘం విద్యార్థి పరిషత్ మాజీ అధ్యక్షులు

విలేఖరులతో మాట్లాడుతున్న రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం విద్యార్థి పరిషత్ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు

న్యాల్‌కల్, జులై 13, ప్రభాతవార్త: తెలంగాణలో సమగ్ర కులగణన జరిపి స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 15వ తారీఖున నిర్వహించే సెక్రటేరియట్ ముట్టడిని ప్రతి బిసి వ్యక్తి విజయవంతం చేయాలని రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం విద్యార్థి పరిషత్ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు, మల్గి తాజీ మాజీ సర్పంచ్ జెట్గొండ మారుతి అన్నారు. చలో సెక్రటేరియట్‌కు పెద్ద సంఖ్యలో చేరుకోవాలని మారుతి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కురుమ సంఘం నాయకకులు మాణిక్, శాంత్‌కుమార్, బాబు నగేష్, రాకేష్, నాయి సంఘం నాయకులు అంజన్న, కుమ్మరి సంఘం నాయకులు పండరి, యాదప్ప, గౌడ సంఘం నాయకులు జగన్నాథ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వారాహి పూజల్లో పాల్గొన్న ఎంపి సురేశ్‌కుమార్ శెట్కార్

ముంగి ఆదిలక్ష్మి ఆశ్రమంలో వారాహి దేవి అమ్మవారి పూజల్లో పాల్గొన్న ఎంపి సురేశ్‌కుమార్ శెట్కార్

న్యాల్‌కల్, జులై 13, ప్రభాతవార్త: మండలంలోని ముంగి గ్రామ శివారులోని గంగ్వార్-అల్లాదుర్గం రోడ్డు పక్కలోని ఆదిలక్ష్మి ఆశ్రమంలో శుక్రవారం నిర్వహించిన వారాహి దేవి అమ్మవారి నవరాత్రి ఉత్సవాల్లో జహీరాబాద్ ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్ మాజీ మంత్రి డాక్టర్ ఆగమ చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆశ్రమానికి చేరుకున్న సురేశ్‌కుమార్ శెట్కార్‌ను ఆశ్రమ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

వనదుర్గమ్మను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే

పాపన్నపేట, జులై 13, ప్రభాతవార్త: మండలంలోని ఏడుపాయల్లో కొలువున్న వనదుర్గా భవాని మాతను శనివారం మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోల శశిధర్‌రెడ్డి దర్శించుకున్నారు. ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా శశిధర్‌రెడ్డి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు శశిధర్‌రెడ్డికి ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందించి

శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో బిఆర్ ఎస్ నాయకులు దుర్గాదాస్, ఎఫ్ఎస్‌సి ఎస్ మాజీ డైరెక్టర్ వెంకోబా, మండల యాదవ సంఘం అధ్యక్షులు కురుమ గోపాల్ ఉన్నారు.

వేతనాలు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పారిశుద్ధ్య కార్మికులు

కొల్చారం, జూలై13 ప్రభాతవార్త: మండల కేంద్రమైన కొల్చారం గ్రామంలోని గ్రామ పంచాయితీ పారిశుద్ధ్య కార్మికులకు గత ఏడు నెలల నుంచి వేతనాలు రావడం లేదని, తమ కుటుంబ పోషణ భారంగా మారిందని పారిశుద్ధ్య కార్మికులు గడ్డం చంద్రయనయ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శనివారం పారిశుద్ధ్య కార్మికులు గడ్డం చంద్రయ్య, గడ్డం రవిలు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా పారిశుద్ధ్య కార్మికులు విధుల నిర్వహిస్తూ జీవనం కొనసాగిస్తున్నామని, ఏడు నెలలుగా తమకు వేతనాలు రాక ఇబ్బందులు ఎదుర్కుంటున్నామన్నారు. రోజు పొద్దున్నే లేచి గ్రామంలోని పురవీధుల్లో రోడ్లను చీపుర్లతో ఊడ్చి శుభ్రం చేసి, మురికి కాలువలను శుభ్రం చేసి, ఇంటింటికీ వెళ్లి తడి, పొడి చెత్తనే సేకరించి డంపుయార్డుకు చేరవేస్తున్నామని అన్నారు. మా పారిశుద్ధ్య కార్మికులపై దయ తలచి వేతనాలు ఇప్పించాలని కొల్చారం, ఎంపీడీవో, ఎంపీవోలకు మెమోరాండం సమర్పించడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు పంచాయితీ కార్యదర్శి అంజయ్యకు తమ గోడు విన్నవించుకున్నామని, తమకు ఎటువంటి ఆధారం లేదని, జీతంతోనే కాలం వెళ్లదీస్తున్నామని అన్నారు. అధికారులు తమపై దయ తలచి వేతనాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు గడ్డం రవి, వెంకన్నగారి కరుణాకర్, రాజిగారి కృష్ణ, నిమ్మళ్ల రాములు, గడ్డం చంద్రయ్య, నిమ్మళ్ల ప్రశాంత్, పోతగళ్ల ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

దేశసేవ చేసిన చిరంజీవిరెడ్డి సేవలు భేష్
-ఎంపి శెట్కార్, మాజీ మంత్రి చంద్రశేఖర్

పదవీ విరమణ పొందిన ఆర్మీ వీరుడు చిరంజీవిరెడ్డిని సన్మానిస్తున్న ఎంపి, మాజీ మంత్రి

న్యాల్‌కల్, జులై 13, ప్రభాతవార్త: భారత సైన్యంలో సేవలు అందించి పదవీ విరమణ పొందిన గుండంగారి చిరంజీవి సేవలు మండలానికి గుర్తింపుగా ఉండిపోతాయని ఎంపి సురేశ్‌కుమార్ శెట్కార్, మాజీ మంత్రి డాక్టర్ ఆగమ చంద్రశేఖర్‌లు అన్నారు. ఆర్మీలో విధులు నిర్వహించి పదవీ విరమణ పొంది స్వగ్రామమైన మండలంలోని మెటల్‌కుంట గ్రామానికి చేరుకున్న జహీరాబాద్ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ గుండంగారి తిరుపతిరెడ్డి సోదరుడు గుండంగారి చిరంజీవిరెడ్డికి గ్రామంలో సన్మానం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సన్మాన కార్యక్రమానికి చేరుకున్న నియోజకవర్గంలోని ఆయా గ్రామాలకు చెందిన నాయకులు, అధికారులు, బంధువులు చిరంజీవిని సన్మానించి ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమానికి హాజరైన ఎంపి సురేశ్‌కుమార్ శెట్కార్, మాజీ మంత్రి చంద్రశేకర్‌లు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు చిరంజీవిరెడ్డి దంపతులను శాలువాలతో సత్కరించి చేసిన సేవలపై ప్రత్యేకంగా కితాబిచ్చారు. అంతకు ముందు గ్రామంలో ఉరడమ్మ ఆలయంలో చిరంజీవి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమానికి చేరుకున్న వారికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

గీత కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి
తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి గోపి

కొమురవెల్లి(చేర్యాల), జూలై 13, ప్రభాతవార్త : అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం(కేజీకేఎస్) రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి డిమాండ్ చేశారు. చేర్యాల పట్టణంలో ఓ ఫంక్షన్ హాల్‌లో శనివారం నిర్వహించిన కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. గీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణరావు, రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌లకు పలు మార్లు వినతి పత్రాలు అందించినట్లు తెలిపారు. మంత్రులకు వినతి పత్రాలు అందించిన ఫలితం మాత్రం శూన్యమన్నారు. ఎంతో మంది గీత కార్మికులు వృత్తిలో భాగంగా ప్రమాదాలకు గురై చనిపోవడంతో పాటు వికలాంగులుగా మారుతున్న నివారణకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. కార్మికులకు సేఫ్టీ మోకులు ఇచ్చి గీత కార్మికులకు ప్రాణ రక్షణ కల్పించాలన్నారు. ప్రమాదంలో మరణించి బాధిత కుటుంబాలకు నెల రోజులలో రూ.10 లక్షల ఎక్సిగ్రేసియా చెల్లిస్తామని చెప్పాన నేటీ వరకు అమలు చేయడం లేదన్నారు. గీత కార్మికుల సంక్షేమానికి కేటాయించిన 22.20 కోట్లతో నిర్మించిన నీరీ కేఫ్‌ని ఎలాంటి సబంధం లేని టూరిజం శాఖ నుంచి తొలగించి టాడి కార్పోరేషన్‌కు అప్పగించాలన్నారు.

ప్రతి సొసైటీకి జీవో 560 ప్రకారం 5 ఎకరాల భూమి కేటాయించాలన్నారు. సర్వాయి పాపన్న విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై అగస్టు 18లోపు ఏర్పాటు చేయాలన్నారు. గీత కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షులు కోహెడ కొముర య్యగౌడ్, గీత కార్మిక సంఘం ప్రతినిధులు అరుణ్‌కుమార్, నర్సింహులు, రవీందర్, కుమార్, రాజేష్, రవి, కనయ్య, కనకరాజు, లింగం, సత్తయ్య, శ్రీనివాస్, రాజు, కనకయ్య, రాజు, లింగం, యాదగౌడ్, స్వామి, నర్సయ్య, కిష్టయ్య, రాములు పాల్గొన్నారు.